జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం | 07 | జూన్ | 2025 | పేజీలు: 14



## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

2

## రాజకీయాలకు అతీతంగా రైతుల
# అభివృద్ధికి కృషి





- మానవాళికి కావాల్సిన అన్ని పంటలు పండించాలి
- భూమి పెరగదు రైతులు ఆదాయం పెంచుకోవాలి
- రైతులు పంట వేయకముందే రైతు భరోసా
- రైతంగానికి కావలసిన అన్ని కార్యక్రమాలు చేపడుతున్నాం
- అధునాతన పద్ధతులు, పరికరాల వినియోగంపై అవగాహన
- రైతు మహోత్సవంను సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రైతులు చైతన్యవంతమై ఆదాయం పెంచుకోవాలి
- తెలంగాణ రైతాంగానికి మార్గదర్శకత్వం కావాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్







**హుస్నాబాద్, జూన్ 06 (ప్రజా జ్యోతి):** రాజకీయాలకు ఆతీతంగా రైతుల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర వ్యవసా య శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం పట్టణం లోని వ్యవ సాయ మార్కెట్ కమిటీలు జ్యోతి ప్రజ్వల న చేసి తెలంగాణ రైతు మహోత్సవంను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ తోకలిసి ప్రారంభించారు. హుస్నాబాద్ రైతు మహోత్సవం కార్యక్ర మం వద్దకు ఎద్దుల బండిపై ఊరేగింపుతో ..మిగతా 14లో

## త్యాగ నిరతిని పెంపొందించడమే
# బక్రీద్ పండుగ
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి), జూన్06 :** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ సమాజంలో త్యాగ నిరతిని పెంపొందించడమే బక్రీద్ పండుగ ఉద్దేశమని ..మిగతా 2లో



## బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా
# నిర్వహించాలి
జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

**గద్వాల డివిజన్(ప్రజాజ్యోతి)జూన్ 06:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే కాకుండా, డ్రాప్ అవుట్ అవకుండా ఉండేందుకు బడి బాట కార్యక్రమాన్ని పకడ్బదీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో బడిబాట కార్యక్రమం ఏకరూప దుస్తుల పై విద్యా శాఖ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుటకు కృషి చేయాలని అన్నారు. గత విద్యా సంవత్సరంలో ..మిగతా 2లో

## జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని
# ప్రారంభించిన కలెక్టర్



**మహబూబ్ నగర్ జూన్6 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట 2025-26 కార్యక్రమాన్ని శుక్రవారం భూత్పూర్ మండల పరిధిలోని పోతుల మడుగు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలోఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు మౌలిక సదుపాయాలు, డిజిటల్ ..మిగతా 2లో

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, జూన్ 06 (ప్రజా జ్యోతి):** వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సీజనల్ వ్యాధుల అరికట్టడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్షయ వ్యాధి, మధుమేహం వ్యాధులను గుర్తించడం, అరికట్టడంలో తీసుకుంటున్న చర్యల పై సమీక్ష నిర్వహించారు. ఈ వర్షాకాలంలో జిల్లాలో డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వాంతులు విరేచనాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబల కుండ అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వేలు నిర్వహించి రికార్డులు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. మధుమేహం, క్షయ వ్యాధి గ్రస్తులకు అందించే వైద్య సదుపాయం, వాడుతున్న మందులపై వైద్య రిపోర్టును ఒక ఆన్లైన్ పోర్టల్ లో నిక్షిప్తం చేస్తూ ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలను అప్డేట్ చేసుకునే ప్రత్యేక యాప్ జూన్ 20 వరకు అందుబాటులోకి వస్తుందని అందుకు అవసరమైన వివరాలు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలపై సమీక్షిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. ఏ. ఎన్.సి. చెకప్ లు సమయానుసారం నిర్వహిస్తూ ప్రసవాలకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సాయినాథ్ రెడ్డి డాక్టర్ రామచంద్ర రావు డాక్టర్ పరిమళ ఇతర ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

## త్యాగ నిరతిని పెంపొందించడమే బక్రీద్ పండుగ

మొదటి పేజీ తరువాయి...



అన్నారు. దైవ భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు..

జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పండుగను శాంతియుతంగా స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...



1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉన్నవిద్యార్థులందరూ ఈ ఏడాది 2వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తప్పకుండా పాఠశాలలో నమోదు కావాలన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న పిల్లలు ఏ పాఠశాలలో చేరతారో స్పష్టమైన జాబితా తయారు చేసి ప్రతి విద్యార్థి పాఠశాలలో తప్పకుండా చేరేలా చర్యలు తీసుకోవాలని సంక్షేమ అధికారికి సూచించారు. పాఠశాలకు వెళ్లని పిల్లలను గుర్తించి వారికి అవసరమైన మార్గనిర్దేశం ఇచ్చి పాఠశాలలో తప్పకుండా చేర్పించాలని అన్నారు.బడిబాట కార్యక్రమం నిర్వహణలో ప్రతి రోజు నిర్వహించే కార్యాచరణను నివేదిక రూపంలో సమర్పించాలని అన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి అంగన్వాడీ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల పిల్లలను గుర్తించి గ్రామ విద్యా రిజిస్టర్‌ను నవీకరించాలని సూచించారు.బాల్య వివాహాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని ప్రతి ఒక్కరూ విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో చేర్పు గురించి అవగాహన కల్పించేలా మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలో శుభ్రత మంచి పారిశుద్ధ్య పరిస్థితులు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య నోట్ పుస్తకాలు ఏకరూప దుస్తులు డిజిటల్ విద్య ఉపకార వేతనాలు ఇతర ప్రోత్సాహకాల గురించి తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తీరును క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు.



పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఏకరూప దుస్తులను జూన్ 12న విద్యార్థులకు అందించాలన్నారు. ఏపీఎంలు యూనిఫార్ములను జూన్ 11 లోపు తప్పనిసరిగా మండల విద్యా అధికారిలకు సమర్పించాలన్నారు.ఏవైనా సమస్యలు ఉన్న పాఠశాలల వివరాలను స్కూల్ వారీగా సమర్పించాలని,తద్వారా తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవచ్చుని తెలిపారు.అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల దుస్తుల సంఖ్య వివరాలు అందరి వద్ద ఉండాలని ఏ ఒక్క విద్యార్థికి దుస్తులు అందలేదనే ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ నర్సింగ రావు డీఈవో అబ్దుల్ గని డిపిఓనాగేంద్రం సంక్షేమ అధికారి సునంద ఈడి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు,మండల విద్యాధికారులు,ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి...



క్లాస్ రూమ్స్, బోధన కృత్రిమ మేధా తరగతుల నిర్వహణ, అనుభవ అనుభవజ్ఞులైనటు వంటిఉపాధ్యాయులచే పాఠశాలలో బోధిన , తెలుగు ఇంగ్లీష్ మీడియం లో బోధన, ఆరోగ్య పాఠశాల నిర్వహణ, ఆహ్లాదమైనటువంటి పాఠశాల వాతావరణము, క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఇలా అనేక రకాలైనటువంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. పాఠశాలలకు దీటుగా నిలుస్తున్నాయని ప్రభుత్వ పాఠశాల యొక్క నమోదును పెంచే విధంగా ప్రతి ఒక్క పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామస్థులు, పాఠశాల కమిటీలు కూడా బాధ్యతగా బడి ఈడు ఉన్న 5 సంవత్సరం ల వయస్సు నుండి 15 సంవత్సరం ల వయస్సు వరకు ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో,5 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలను అంగన్ వాడి కేంద్రం లో చేర్పించాలని అన్నారు. బడిబాట కార్యక్రమాన్ని జూన్ 6వ తేదీ నుండి జూన్ 30 వరకు గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.10 వ తరగతి, ఇంటర్ ఫెయిల్ అయిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా పరీక్ష లు హాజరు కావచ్చని తెలిపారు. ఉల్లాస్ వయోజన విద్య కార్యక్రమం ద్వారా చదువుకున్న వారు వాలంటీర్‌గా నిరక్షరాస్యులకు చావడం, రాయడం నేర్పించాలని అన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామం కు రెవెన్యూ అధికారులు వచ్చి ఉచితంగా దరఖాస్తులు స్వీకరించి భూ సమస్యలు నిర్దేశిత సమయంలో గా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మండల విద్యాధికారి ఎంపిడిఓ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ , ఎపిఎం, అంగన్వాడీ సూపర్వైజర్, మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులో తమ పేర్లు నమోదు కోసం

# బారులు తీరిన జనాలు

**ఎన్ని పార్టీలు మారిన ఓట్లువేసే ప్రజల సమస్యలు తీరలే వారి స్థితి మారలే**

**మండల అధికారులు ప్రజలకు సరైన సమయంలో పనిచేయడం లేదు**

**మండల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు**

**ప్రజలు రేషన్ కార్డు కోసం ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోతున్నారు**

**రెవెన్యూ అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి**



**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 06:** జోగులాంబ గద్వాల జిల్లాలో రేషన్ కార్డుదారులకు కష్టాలు ఎదురైనయి,రాష్ట్రంలో పార్టీలు నాయకులు మారుతున్నారే తప్ప వారు మిమ్మల్ని అందలం ఎక్కించిన్న ఓటరన్న పరిస్థితి మారడం లేదు.ఎ ప్రభుత్వం వచ్చిన చేసేదిముంది సినిమాలో చెప్పినట్లు ప్రజలకు నాల్గు రేషన్ కార్డులు,పెన్షన్, ఎన్నికల ముందు మద్యం, డబ్బు ఇస్తే మనమే గెలుస్తామనే ధీమాతో.నేటికీ ఓటర్ వేసే వ్యక్తినీ ఓటు వేసే యంత్రాంగం చూస్తున్నారే తప్ప మనిషి మనుగడ ఎలా కాపాడాలని వారి జీవన శైలిని ఎలా మార్చాలని ఏ నాయకుడు కూడ కృషి చేయడం లేదు.డొక్కాడితేకాని కడుపు నిండని కార్మికులు ఎందరో వున్నరు ఉదయం నుండి తిండి తిప్పలు లేక రేషన్ కార్డులో పేరు నమోదు కోసం బారులు తీరిని ఈ దృశ్యలే మనం ఎక్కడో ఉన్నాం చెబుతుంది.సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన వేళ నేటికీ ఈ పరిస్థితి ఉందంటే లోపం రెవిన్యూదా,సాంకేతికపరిజ్ఞానందా అంటే ముమ్మాటికి రెవెన్యూ అధికారులదే తప్పు వారికి సరైనటువంటి సమయంలో రేషన్ కార్డుల పేర్లు నమోదు చేయకపోవడంతో ఇచ్చినటువంటి అప్లికేషన్లు ఒక మూలాన పడేసి రెండు రోజులు అయితది వారం రోజులు అయితది నెల అయితది రెండు నెలలు అయితది అని ఈ విధంగా అధికారులు ప్రజలను తిప్పడం జరుగుతుంది. అధికారులు సరైన సమయంలో ప్రజలకు పని చేస్తే ఇలాంటి పరిస్థితి ఎదురయ్యేదే కాదు. ప్రజాప్రతినిధులు పెత్తనం ప్రజల్లో నానాడానికి ఇదో రకమైన ఎత్తుగడనా ఏది ఏమైనా సాంకేతిక పరిజ్ఞానం 5 జి లో దూసుకుపోతున్న కాలంలో ఈ లాంటి సంఘటనలు పునరవృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకొని ప్రజలకు రేషన్ కార్డుల విషయంలో ఆ సమస్యలను తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు పంపించండి

**- ప్రధానోపాధ్యాయులు రామారావు**



**చేవెళ్ల జూన్ 06(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని అంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు అన్నారు. శు క్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మండలం అంతారం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఉన్నాయని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించాలని కోరారు. బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమార్, బుచ్చిబాబు, హైమావతి, హని, రేష్మా, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మిల్లులలో త్వరితగతిన ధాన్యం అన్‌లోడ్ చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు**



**వనపర్తి ప్రతినిధి, జూన్ 06 (ప్రజా జ్యోతి):** పెబ్బేరు మండలంలోని సప్తగిరి, సాయి గోపాల్ రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వస్తున్న ధాన్యాన్ని త్వరితగతిన అన్‌లోడ్ చేయాలని మిల్లు యజమానులను ఆదేశించారు. ధాన్యం అన్‌లోడ్‌లో జాప్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అదనపు కలెక్టర్ దృష్టికి వచ్చిందినీ, "ఎక్కువ కోతలు (కటింగ్స్) లేకుండా త్వరితగతిన ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలన్నారు. తరుగు పేరుతో రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయవద్దు" అని ఆయన స్పష్టం చేశారు. రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర అందించి, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత మిల్లు యజమానులపై ఉందని వెంకటేశ్వర్లు అన్నారు. ఈ ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆయన మిల్లు యజమానులకు సూచించారు.

## రైతులు ఆదాయాన్నిచ్చే పంటలను సాగు చేయాలి

**తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యాపకులు**

**గ్రామాలలో ఉత్సాహంగా కొనసాగుతున్న రైతు ముంగిట శాస్త్రవేత్తలు ప్రోగ్రాం**



**చేవెళ్ల జూన్ 06(ప్రజా జ్యోతి):** రైతులు మార్కెట్‌లో ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యాపకులు సూచించారు. శుక్రవారం చేవెళ్ల పరిధిలోని ఖానాపూర్ రైతు వేదిక, ఇబ్రహీంపల్లిలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యాపకులు రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రమీల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమ్య, డాక్టర్ కవిత కిరణ్, స్నేహలత, పాల్గొని వారు మాట్లాడుతూ... రైతులు ఆదాయాన్నిచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు యూరియా వాడకం తగ్గించుకోవడం వల్ల సాగు ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. రసాయనాలు తగ్గించుకోవడం వల్ల నేలతల్లి ఆరోగ్యం కాపాడుకోవడం, పంట మార్పిడి చేయడం ద్వారా పంటలకి వచ్చే చీడపీడలు నివారించవచ్చన్నారు. రైతులు పంట సాగు ప్రారంభం నుంచి పంట కోసే వరకు ఉన్న రసీదులను భద్రపరుచుకోవాలన్నారు.వ్యవసాయ అధికారి శంకర్ లాల్ జీవన ఎరువులు ఒక ప్రాముఖ్యతను వివరించారు. ఏఈఓ ప్రతిభ రైతు నమోదు గురించి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి రమ్య నకిలీ విత్తనాల పట్ల రైతు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ప్రధాన ఉపాధ్యాయులు పిహెచ్డి విద్యార్థులు రాజేష్ గిరిబాబు రైతులు మల్లారెడ్డి సామా అంజిరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ దివ్యంగుల సదస్సు విజయవంతం

**పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి,నియోజకవర్గం ఇంచార్జి కర్నె స్వామి**



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 06 (ప్రజా జ్యోతి):** పాలమూర్ ఎంపీ డీకే అరుణమ్మ మరియు అల్లింకో వారి సౌజన్యంతో జిల్లా దివ్యంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యంగులకు అవయవ చలన పరికరాల గుర్తింపు శిబిరానికి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి విచ్చేసిన దాదాపు 300 మంది దివ్యంగులకు నిష్ణాతులైన వైద్యులేచేత వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వారికీ అవసరమైన పరికరాలను నమోదు చేసుకోవడం జరిగిందని, బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ వారు ఉమ్మడి జిల్లాలోని ప్రతి గ్రామ దివ్యంగుల సంక్షేమం కోసం ప్రతేక శ్రద్ద తీసుకోని మన ఎంపీ డీకే అరుణమ్మ ఈ కార్యక్రమన్ని తీసుకోవడం జరిగిందని, నమోదు చేసుకొని అర్హత కల్గిన ప్రతి దివ్యంగునికి చలన పరికరాలు ఇప్పించేందుకు మన పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ కృషి చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సరోజినీ,అంగన్వాడీ సూపెర్వైజెర్ అమ్మక్క, అరుణ,బీజేపీ నియోజకవర్గం ఇంచార్జి కర్నె స్వామి, మాజీ ఎంపీటీసీ బలరాంరెడ్డి, మాగనూర్,క్రిష్ణ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, మాజీ అధ్యక్షులు జయానంద్ రెడ్డి, మక్తల్ రూరల్ అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఉట్కూర్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ ఫాస్ట్ రీసణ్ చైర్ పర్సన్ రమేష్ రావ్, ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క దాడిలో ముగ్గురు వ్యక్తులకు గాయాలు

### వల్లూరు గ్రామంలో పిచ్చికుక్క కరచి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎస్,గోపాల్(60 సం.)



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)జూన్ 06:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం శుక్రవారంసాయంకాలము 3 గంటల సమయంలో వల్లూరు గ్రామంలో ఇంటి దగ్గర ముగ్గురు వ్యక్తులను భయంకరంగా ముఖముపై గాయపరిచిన పిచ్చికుక్క కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది గోపాల్ అనే వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు.మరో ఇద్దరు వృద్ధ దంపతులు గాయాలైనాయి వీరికి ఎలాంటి ఆర్థిక వనరులు లేవు ప్రభుత్వం వారిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు అదేవిధంగా చాలామందికి పిచ్చికుక్క మనుషులను పాడి జంతువులను కరుస్తుంది.ఈ ఎండాకాలంలో ప్రజలు బయట పండుకోవాలన్న భయపడుతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి కుక్క దాడి నుండి ప్రజలను రక్షించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కొనుగోలు చేసిన వరి ధాన్యానికి వెంటనే చెల్లింపులు జరిగే విధంగా చర్యలుచేపట్టాలి



### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల డివిజన్(ప్రజాజ్యోతి)జూన్ 06:** జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో మండలాల వారిగా జిల్లా కలెక్టర్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో 90 శాతం ధాన్యంసేకరించడం జరిగిందని మిగిలిన 10 శాతం ధాన్యాన్ని త్వరితగతిన సేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గత రబి సీజన్ లో 3 వేల టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయగా ఈసారి ఎన్నడు లేని విధంగా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్నిసేకరించడం జరిగిందని తెలిపారు.గతం కంటే 3 వేల శాతం వరి ధాన్యం అధికంగా సేకరించినట్లు వివరించారు. వర్షాలుకురుస్తున్నప్పటికిని రైతులకు ఇబ్బందికలగకుండా జిల్లాలో వరి ధాన్యం సేకరణ పట్ల అధికారుల కృషి పట్ల కలెక్టర్ సంతృప్తిని వ్యక్తపరిచారు.సేకరించిన వరి ధాన్యానికి వెంటనే చెల్లింపులు జరగేలా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వారం రోజుల్లో 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. గన్ని బ్యాగుల వినియోగాన్ని పునఃసమీక్షించి వివరాలతో కూడిన నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ సీజన్‌లో ఎదురైన సమస్యలుఅవసరమైన కొత్త కొనుగోలుకేంద్రాలపై వివరాలతో కూడిన నివేదికను

ఒక వారం లోపు సమర్పించాలని తద్వారా తదుపరి సీజన్‌లోప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవచ్చని సూచించారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమన్వయంతో వేగంగాపూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగ రావు పౌరసరఫరాల అధికారి స్వామికుమార్ జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

# కూల్చివేయ్యడం కాదు ,కేసులు పెట్టి జైలుకు పంపండి.

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ జూన్ 6(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లోని సర్వే నెంబర్ 326,307లలో గత కొంతకాలంగా ఆగిన కబ్జాలు నిర్మాణాలు నేడు మళ్ళీ వారం రోజుల నుండి ఎలాంటి భయం లేకుండా పగలు కుడా నిర్మాణాలు జరుగుతున్నాయని,రెవెన్యూ అధికారులు పదుల సంఖ్యలో నెలకొన్న అక్రమంగా నిర్మాణాలలో ఒకటి అర నిర్మాణాలు కూల్చి చేతులు దులుపుకోవడం సరికాదని, వెంటనే కూల్చివేత్తలను తెలివిగా అడ్డుకుంటున్న వారిని అరెస్టు చేసి శిక్షించాలని నేడు మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్ ఐ కరీముల్లా సిపిఐ నాయకత్వం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అక్రమ నిర్మాణాలను కూల్చివేయ్యకపోతే స్వయంగా ప్రజలను కుడతీసుకొని గుడిసెలు వేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్, నాయకులు నర్సింహా రెడ్డి,రవి,సుంకిరెడ్డి,సామెల్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళల ఆర్థిక లక్ష్యాన్ని నీరుగార్చకండి

### డీఆర్డీవో చిన్న ఓబులేశు



**నాగర్ కర్నూల్, జూన్ 06 ప్రజా జ్యోతి** పేద మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉండాలని,సమాజంలో,కుటుంబంలో తమ కంటూ ఒక గుర్తింపు ఏర్పర్చుకునే గొప్ప లక్ష్యం తో ప్రభుత్వం మహిళా సంఘాల కు స్త్రీనిధి,బ్యాంకు లింకేజి ద్వారా అత్యవసర,జీవనోపాధి రుణాలు అందచేస్తోందని,కొందరిఅవగాహన రహిత్యమైన చర్యల కారణంగా తీసుకున్న అప్పు సరైన వాయిదాలు చెల్లించకపోవడం తో బకాయిలు పేరుకు పోయి ఆ లక్ష్యం నీరుగారుతోందని,పేద మహిళలకు ఋణ సదుపాయంఅందించేందుకు అవకాశం లేకుండా పోతోందని డీఆర్డీవో చిన్న ఓబులేశుఅన్నారు.శుక్రవారం బిజినేపల్లి మండల పరిధి లోని పాలెం గ్రామం లో స్త్రీనిధి రుణాల మొండి బకాయి దారులతో ప్రత్యేక అవగాహనా సమావేశంనిర్వహించారు.గ్రామ సంఘం పరిధి లో ని చిన్న సంఘాల్లో ఏ ఒక్క సభ్యురాలు బకాయి ఉన్నా ఆ సంఘాలు స్త్రీనిధి ఋణ మంజూరుకు అర్హత కోల్పోతాయన్నారు.సభ్యులు తాము తీసుకున్న అప్పులను క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించాలని దీని వల్ల అన్ని సంఘాలు రుణాలు పొందేందుకు అవకాశం ఉంటుందని,మరియు ప్రభుత్వం అందించే వడ్డీ రాయితీ కి అర్హులవుతారని పేర్కొన్నారు.స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం,మహిళలను కోటీశ్వరులను చెయ్యాలన్న లక్ష్యం తో ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యుల కు వివిధ జీవనోపాధులకై రుణాలను,సబ్సిడీపై కొన్ని పథకాలను అందిస్తుందని సంఘ సభ్యులు సంఘటితంగా ఉండి మొండి బకాయిలు ఏర్పడకుండా తమ గ్రామసంఘ నిర్వహణ జరుపుకొని అందరికి ఆదర్శంగా ఉండాలని అయన సూచించారు.కార్యక్రమం లో స్త్రీనిధి రీజినల్ మేనేజర్ మహేంద్రకుమార్,మేనేజర్ విక్రమ్ కుమార్,సీసీ రామస్వామి,వీవోఏ లు,పలు సంఘాల లీడర్లు,సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై అక్రమ కేసు ఎత్తివేయాలి అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన జర్నలిస్ట్ సంఘాలు

### వార్త రాస్తే కేసుల ఇదెక్కడి న్యాయం

### అధికారులు నాయకులు ఏమి చేసినా చూస్తూ ఉండాలా




**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 06:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జర్నలిస్ట్ సంఘాలు కలెక్టర్ సమీకృత భవనంలో జర్నలిస్ట్ పై అక్రమ కేసు ఎత్తివేయాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు కు వినతిపత్రం అందజేశారు.4వ తేదీ రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో జరిగిన ఇథానల్ ఫ్యాక్టరీ వద్దంటు రైతులు ఘర్షణకు దిగగా 40 మందిపై కేసులు నమోదు చేసి,12 మందినీ అదపులోకి తీసుకోని రిమాండ్ కు తరలించారు. అందులో వార్త కోణంలో కథనలు వ్రాసినందుకు నన్ను టార్గెట్ చేస్తూ నాపై అక్రమ కేసు నమోదు చేసారంటు జర్నలిస్ట్ రహేమాన్ సామజిక మద్యంలో వీడియో వైరల్ అవుతుంది.ప్రశ్నించే గొంతుకలపై కేసులు నమోదు చేయడం హెయమైన చర్యగా భావిస్తూ పోలీసుల ఉన్నత ధికారులకు,జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రలు అందజేస్తు నల్ల బ్యాడ్జి ధరించి సంఘాలకు అతీతంగా జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేసారు.ఒక జర్నలిస్టు అక్కడ ఉన్నటువంటి సమస్యను రాయడం తప్ప మరి అక్కడ ఉన్నటువంటి సమస్యలు ఏ విధంగా ప్రజలకు ప్రపంచానికి తెలుస్తది అక్కడున్నటువంటి సమస్య జర్నలిస్టు తెలుసుకొని వార్త సేకరించడానికి ప్రజలకు నిజానిజాలు తెలుస్తాయి అంతేకానీ జర్నలిస్టులపై అనవసరమైనటువంటి కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టడం పోలీస్ వారికి మంచి పద్ధతి కాదని జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి.

# సమగ్ర వ్యాధి నిర్ధారణ

# ఆరోగ్య పరీక్షల శిబిరం

### ప్రత్యేక శిబిరంలో ఏడు రకాల వ్యాధులకు రక్త పరీక్షలు

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి

**నాగర్ కర్నూల్, జూన్ 06ప్రజా జ్యోతి** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.వి.స్వరాజ్యలక్ష్మి సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఆరోగ్య స్థితిని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవడం ద్వారా ఆరోగ్య స్తితి తెలుసుకోవాలనే ప్రధాన ఉద్దేశంతో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈరోజు నుంచి నిర్వహి స్తున్నామన్నారు. ఈఆరోగ్య శిబిరంలో 127 మందికి 7 రకాల వ్యాదుల నిర్ధారణకు సాధారణ పరీక్షలతో పాటు రక్తపరీక్షలు,రక్తపోటు, మధుమేహం, పరీక్షలతో,టీబి,హిమోగ్లోబిన్, మరియు సుఖ వ్యాధులైన హెచ్ఐవి,సిఫిలిస్, హెపటైటిస్ –బి హెపటైటిస్–సి వ్యాధి నిర్ధారణ





రక్త పరీక్షలు నిర్వహించారు. ఈనెల 6 నుంచి సెప్టెంబర్ 15వ తారీకు వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమగ్ర ఆరోగ్య పరీక్షా ప్రత్యేక శిబిరాలను కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్షల ద్వారా వారి ఆరోగ్యస్తాయి తెలుస్తుందని,కావున ప్రజలు ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సింది జిల్లా ప్రజలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్ దాస్,వైద్యాధికారి డాక్టర్ఎం. శివకుమార్,డాక్టర్ రాజశేఖర్,ఎం.ఎల్. హెచ్ పి.రవళి,ఆరోగ్య విస్తీర్ణ అధికారి రమేష్ కుమార్,హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ,ఐ సి టి సి కౌన్సిలర్ శివశంకర్,ఎస్ టి ఎల్ ఎస్ రాజకుమార్, టిబి సూపర్ వైజర్ శ్రీను, హెల్త్ సూపర్వైజర్ అశోక్,ల్యాబ్ టెక్నీషియన్ ఆంజనేయులు, మహిళా ఆరోగ్య కార్యకర్త డి.శ్వేత,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూల్చివేయ్యడం కాదు,కేసులు పెట్టి జైలుకు పంపండి.

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ జూన్ 6(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లోని సర్వే నెంబర్ 326,307లలో గత కొంతకాలంగా ఆగిన కబ్జాలు నిర్మాణాలు నేడు మళ్ళీ వారం రోజుల నుండి ఎలాంటి భయం లేకుండా పగలు కుడా నిర్మాణాలు జరుగుతున్నాయని,రెవెన్యూ అధికారులు పదుల సంఖ్యలో నెలకొన్న అక్రమంగా నిర్మాణాలలో ఒకటి అర నిర్మాణాలు కూల్చి చేతులు దులుపుకోవడం సరికాదని, వెంటనే కూల్చివేత్తలను తెలివిగా అడ్డుకుంటున్న వారిని అరెస్టు చేసి శిక్షించాలని నేడు మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్ ఐ కరీముల్లా సిపిఐ నాయకత్వం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అక్రమ నిర్మాణాలను కూల్చివేయ్యకపోతే స్వయంగా ప్రజలను కుడతీసుకొని గుడిసెలు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్, నాయకులు నర్సింహా రెడ్డి,రవి,సుంకిరెడ్డి,సామెల్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నకుంట,తిరుమలగిరి చెరువుల సుందరీకణనే ప్రధాన లక్ష్యం

### అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే శ్రీ గణేష్..



**కంటోన్మెంట్/ సికింద్రాబాద్ జూన్ 6 (ప్రజా జ్యోతి)..** రామన్నకుంట,తిరుమలగిరి చెరువు ల సుందరీకణ నే ప్రధాన లక్ష్యం గ పని చేస్తునట్లు ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కంటోన్మెంట్ నియోజక వర్గంలోని రామన్నకుంట చెరువు,తిరుమలగిరి చెరువుల అభివృద్ధికి సంబంధించి కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో బోర్డు అధికారులు ,హెచ్ఎండిఏ అధికారులతో శుక్రవారం బోర్డు కార్యాలయం లో ఎమ్మెల్యే శ్రీగణేష్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రామన్నకుంట,తిరుమల గిరి చెరువును అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని హెచ్ఎండిఏ అధికారులు ఇప్పటికే చెరువులను పరిశీలించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ చెరువుల అభివృద్ధి కోసం ప్రాజెక్ట్ రిపోర్ట్ లు కూడా సిద్ధం అయ్యాయని టెండర్లు కూడా పిలవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు , కాని అందుకోసం బోర్డు నుంచి ఎన్వోసి కావల్సిన నేపథ్యంలో ఈ రోజు హెచ్ఎండిఏ ఛీఫ్ ఇంజనీర్ రవీందర్ , ఈ ఈ హరికృష్ణ , ఎమ్మెల్యే శ్రీగణేష్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర నాయక్ తో సమావేశమైనట్లు తెలిపారు

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



### డిఇఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్, జూన్ 06ప్రజా జ్యోతి** బడిబయటి పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఏ.రమేష్ కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం తాడూరు,వెల్దండ,కల్వకుర్తి మండల కేంద్రాల్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఓ రమేష్ కుమార్, బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, మెరుగైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులను ఉన్నత లక్ష్యంతో తీర్చిదిద్దే బాధ్యత కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉంటుందని తెలిపారు. ఈనెల 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఈనెల 12వ తేదీన పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు,ఏకరూప దుస్తులు అందజేయాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్



ఇంటెలిజెన్స్,డిజిటల్ బోధనను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి,అలాగే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తీరును క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదును పెంచాలన్నారు. అనంతరం బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య,టెస్ట్ బుక్ మేనేజర్ మన పాడు నరసింహులు,యంఈఓలు శ్రీనివాస్ రెడ్డి,శంకర్ నాయక్,చంద్రుడు నాయక్ , ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భంగా అమ్మ పేరుతో ఓ మొక్క

### అమ్మ పేరుతో మొక్క కార్యక్రమం లో పాల్గొన్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు.మాజీ నామినేటెడ్ సభ్యుడు. రామా కృష్ణ..

### సికింద్రాబాద్. కంటోన్మెంట్



**జూన్..6. (ప్రజా జ్యోతి)** ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు "అమ్మపేరుతో ఒక మొక్క" కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఐదవ వార్డు లోని సంజీవయ్యనగర్ వికర్స్ సెక్షన్పార్కులో బిజెపి కార్యకర్తలు, నాయకులతో కలిసి కంటోన్మెంట్ బోర్డు మాజీ. ఉపాధ్యక్షుడు జన్యావుల రామకృష్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత అని, అందుకు ప్రతిఒక్కరం కంకణ బద్దమై ముందుకు సాగాలని సూచించారు, అలాగే ప్రతీ ఒక్కరు 5 మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు, అలాగే పర్యావరణాన్ని రక్షిస్తేనే మానవ జాతి మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సతీష్, ప్రశాంత్, వీరవర్ధన్, విజయ్, సంతోష్, శశికాంత్, శంకర్, నరేందర్, భూమన్న, కోటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ దుర్గా దేవి సమేత బంగారు మైసమ్మ దేవాలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జూన్ 6(ప్రజా జ్యోతి )** పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 130 – సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ లోని శ్రీ విజయ దుర్గాదేవి సమేత బంగారు మైసమ్మ దేవాలయ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. అనంతరం బ్రహ్మోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే అహ్వానిస్తూ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటస్వామి, సెక్రెటరీ యాదగిరి, సభ్యులు శ్రీనివాస్, సత్యనారాయణ, శివ, బాలస్వామి, దొరబాబు, కుమార్, సూరి, వినోద్, మహేష్, శేఖర్, ప్రేమ్ కుమార్, దేముడు, రాము, జ్ఞానేశ్వర్, శోభన్, రవీందర్, రవి, రాము మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ లీడర్స్ ప్రోగ్రాం నిర్వహించిన లీడ్ గ్రూప్



**హైదరాబాద్, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** లీడ్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన తన యంగ్ లీడర్స్ ప్రోగ్రాం(వైఎల్పీ) విజయవంతంగా ముగిసిందని లీడ్ గ్రూప్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు సుమీత్ మెహతా, స్మితా దేవ్‌రా లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వైఎల్పీ 14 రాష్ట్రాల నుంచి 53 మంది ఏడో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదివే అసాధారణ విద్యార్థులను కలిపిందని పేర్కొన్నారు. చిన్నవయసులోనే వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించే అవకాశం యంగ్ లీడర్స్ ప్రోగ్రాం కల్పించిందని తెలిపారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థుల పరస్పర సమన్వయంతో విద్యలో సవాళ్లను అధిగమించడానికి పరిశ్రమ నిపుణులతోనూ చర్చలు జరిపారని తెలిపారు.

## జీఈఎంఎల్ కు యాంపియర్ డీలర్ నియామకం




**హైదరాబాద్, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రీవ్స్ కాటన్ లిమిటెడ్ ఈ–మొబిలిటీ విభాగం అయిన గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్(జీఈఎంఎల్) సంస్థ హైదరాబాద్‌లో ప్రగతి మోటో ఉప్పల్ అనే కొత్త యాంపియర్ డీలర్‌ను నియమించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కస్టమర్లకు ఎలక్ట్రిక్ స్కూటర్లను అందజేయడం ద్వారా ఒక డెలివరీ డ్రైవ్ నిర్వహించినట్లు చెప్పారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను

# దివ్యాంగులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలి

### జోగులంబా గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్




**గద్వాల డివిజన్(ప్రజాజ్యోతి) జూన్ 06:** జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశం హాల్ నందు శుక్రవారం మహిళలు శిశు వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వసహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా జిల్లాలోని 93 మంది దివ్యాంగులకు 21.27 లక్షలతో 114 పరికరాలను గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి దివ్యాంగులు అభివృద్ధి చెందడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంమని తెలిపారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ఎప్పుడూ వినడానికి పరిష్కరించడానికి సిద్ధంగాఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో జిల్లాలోని గట్టు మండలంలో గత సెప్టెంబర్ 28న నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో అర్హులైన దివ్యాంగులను గుర్తించి ఇప్పుడు వారికి అవసరమైన అత్యాధునిక పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయని అందులో భాగంగా ప్రతి దివ్యాంగుడు కార్డ్ పొందడం ద్వారా దేశంలో ఎక్కడైనా ఆయాసదుపాయాలు పొందగలరని తెలిపారు. ప్రభుత్వం ద్వారా రూ. 4000 పింఛన్ ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్ ఆర్థిక సహాయ సబ్సిడీలు వంటి అనేక పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు. త్రైసైకిళ్లు 28,

బ్యాటరీతో నడిచే త్రైసైకిళ్లు 35, వీల్ చైర్లు 7, వాకింగ్ స్టిక్స్ 8, క్రచెస్ 4, బీటీఈ డిజిటల్ హెయిరింగ్ ఎయిడ్స్ (జింక్ ఎయిర్ బ్యాటరీస్‌తో) 16, టీఎల్ యం కిట్లు 12, సుగమ్య కేన్ 2, స్క్రీన్ రీడర్‌తో కూడిన స్మార్ట్‌ఫోన్‌లు 2 పంపిణీ మొత్తం 114 పరికరాలు చేయడం జరిగిందని తెలిపారు. మీరు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.

గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా త్రైసైకిళు ,,బ్యాటరీ త్రైసైకిళ్లు, వీల్ చైర్లు, అవసరమైన ఇతర పరికరాలను పంపిణీ చేస్తునట్లు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. జిల్లాలో 93 మంది దివ్యాంగులకు పరికరాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. దివ్యాంగులకు అందించిన పరికరాలను సమర్థవంతంగా ఉపయోగించాలని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు అందించేందుకు ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ, నర్సింగ రావు, జిల్లా సంక్షేమ అధికారి సునంద, ఆల్మికో ప్రతినిధి సునీత దాస్ తో పాటు అధిక సంఖ్యలో దివ్యంగులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

### చేవెళ్ల మండల విద్యాధికారి పురం దాస్

### ఊరెళ్ళ వార్డులో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ




**చేవెళ్ల జూన్ 06(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని చేవెళ్ల మండల విద్యాధికారి పురం దాస్ తెలిపారు. చేవెళ్ల మండల పరిధిలో గ్రామాలలో బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఉరెళ్ళ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పురం దాస్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడానికి తప్పకుండా కృషి చేయాలన్నారు. ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మంచి ఉత్తీర్ణత సాధించాయని గుర్తు చేశారు. తల్లిదండ్రులు ప్రవేట్ పాఠశాలలో పిల్లలను చేర్పించి అప్పుల పాలు కావద్దని సూచించారు. ప్రభుత్వ



బడుల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్య బోధన ఉంటుందని. విద్యార్థులకు నాణ్యమెన విద్య, డిజిటల్ తరగతుల బోధన, ఉచితంగా యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. మన ఊరి బడిలో మన పిల్లల్ని చేర్పిద్దామని మన ఊరి పాఠశాలలను అభివృద్ధి పరుచుకుందామన్నారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరించారు.

# భారత్‌లో మొదటి జాతీయ పేపర్ ఎక్స్‌పో ప్రారంభం

**ఈ పేప్ఎక్స్‌పో 2025 హైటెక్స్‌లో**

**ఈనెల 8వ తేదీ వరకు**



శేరిలింగంపల్లి, జూన్ 06 (ప్రజాజ్యోతి): పేపర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారతదేశంలో మొదటి జాతీయ పేపర్ ఎక్స్‌పో పేప్ఎక్స్‌పో 2025ను హైటెక్స్‌లో ప్రగతి ఆఫ్‌సెట్ ప్రింటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ పరుచూరి నరేంద్ర ప్రారంభించారు. ఈ ఎక్స్‌పోకు ఎంఎస్ఎంఈ సహకారం ఉంది. ఈ ఎక్స్‌పో మూడు రోజులు జరగనుంది. ఈనెల 8వ తేదీ వరకు ఉంటుంది. ఈ సందర్భంగా పాపిరస్ ఎక్స్‌పో ఎల్ఎల్‌పీ సీఈఓ నిర్మల్ కుహాద్ మాట్లాడుతూ ఇది ఒక ప్రత్యేక ప్రదర్శన అన్నారు పేపర్ వినియోగం వనరుల నాశనానికి (అటవీ నష్టం) దోహదం చేస్తుందన్న అపోహను తొలగించడమే ఈ ఎగ్జిబిషన్ ముఖ్య ఉద్దేశాలలో ఒకటన్నారు. భారతదేశంలో తయారవుతున్న, వినియోగిస్తున్న పేపర్‌లో సుమారు 80 శాతం రీసైకిల్ చేయబడిన వనరుల నుంచే వస్తుందన్నారు. అందువల్ల ఇది దేశంలోనే అత్యంత పర్యావరణహిత పరిశ్రమలలో ఒకటిగా నిలిచిందని చెప్పారు. ఈ వేదిక ద్వారా పర్యావరణ మార్పులను తెలియజేస్తూ అభివృద్ధిలో పేపర్ పాత్రను ప్రపంచానికి చూపించాలన్నదే మా ఆశయం అన్నారు. ఈ సందర్భంగా ఎమామి పేపర్ మిల్స్ సీఎంఓ సౌమ్యాజిత్ ముఖర్జీ మాట్లాడుతూ ఇది సాధారణంగా జరిగే ఎక్స్‌పో కాదన్నారు. ఎన్నో కొత్త ఆవిష్కరణలకు ఈ ఎక్స్‌పో వేదికన్నారు. ఈ ప్రదర్శన వైవిధ్యం గమనిస్తే.. పరిశ్రమకు రాబోయే రోజుల్లో శుభసూచకమేనన్నారు. దేశంలో పల్ప్ అండ్ పేపర్ పరిశ్రమ విలువ సుమారు రూ. 80 కోట్లుగా ఉందన్నారు. ఈ రంగంలో దాదాపు 20 లక్షల మంది పని చేస్తున్నారని చెప్పారు. పేపర్ పరిశ్రమలో న్యూస్‌ప్రింట్, రీసైకిల్డ్, వర్జిన్ రైటింగ్ అండ్ ప్రింటింగ్ పేపర్, కోటెడ్ పేపర్, క్రాఫ్ట్ పేపర్, రీసైకిల్డ్, వర్జిన్ ప్యాకేజింగ్ బోర్డ్స్, స్పెషాలిటీ పేపర్స్, టిష్యూ పేపర్ వంటి అనేక విభాగాలు కలవన్నారు. న్యూస్ ప్రింట్ ప్రపంచవ్యాప్తంగా మెల్లగా తగ్గుతున్న విభాగంగా మారుతుందన్నారు. ఈ సందర్భంగా ఐపీపీటీఏ జనరల్ సెక్రటరీ ఎంకే గోయల్ మాట్లాడుతూ ఈ ఎక్స్‌పో 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా జరుగుతున్న ప్రదర్శన అన్నారు. ఈ పరిశ్రమలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒకే గొడుగు కింద చేరడం అత్యవసరమన్నారు. దిగుమతులు దేశీయ పరిశ్రమను దెబ్బ తీస్తున్నాయన్నారు. పేపర్ పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందకపోవచ్చన్నారు. మన బలంతోనే ముందుకు సాగడం నేర్చుకోవాలన్నారు. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, పేపర్ వాడకాన్ని వ్యతిరేకిస్తూ జరుగుతున్న దుష్ప్రచారం ఒకటన్నారు. ఇది మొబైల్ పరిశ్రమ మార్కెటింగ్ గిమ్మిక్ అన్నారు. అప్పట్లో తగిన జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. అయినా, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందునుందని చెప్పారు. ప్రింటింగ్, ప్యాకేజింగ్ పేపర్ వినియోగం పెరుగుతూనే ఉందన్నారు. ఇది పరిశ్రమకు ఒక సానుకూల సంకేతం అన్నారు. ఈ సందర్భంగా పాపిరస్ ఎక్స్‌పో ఎల్ఎల్‌పీ డైరెక్టర్ అర్వింద్ శర్మ మాట్లాడుతూ దేశ ఆర్థికాభివృద్ధిలో పేపర్ పరిశ్రమ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తృతంగా ఉపాధి అవకాశాలు సృష్టిస్తూ, పన్నుల రూపంలో భారీ ఆదాయాన్ని ప్రభుత్వానికి అందిస్తుందని చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థను బలపరచడంలో ఈ పరిశ్రమ కూడా ఉందన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో పేపర్, పల్ప్ తయారీదారులు, ప్యాకేజింగ్ సంస్థలు, యంత్రాల సరఫరాదారులు, పబ్లిషర్లు, ఎగుమతిదారులు, వ్యాపారదారులు పాల్గొంటారన్నారు. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలతో పాటు అంతర్జాతీయ కంపెనీలు కూడా ఇందులో భాగం అవుతున్నాయన్నారు. పేపర్ మిల్లు ప్రతినిధులు, ట్రేడింగ్ సంస్థల నాయకులు, ప్యాకేజింగ్, పబ్లిషింగ్ రంగాల్లో ఉన్న వారు ఈ ప్రదర్శనకు హాజరవుతారన్నారు. భారతదేశంలోని పేపర్ మార్కెట్ స్థిరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. 2033 నాటికి ఈ మార్కెట్ విలువ 13.2 బిలియన్ల డాలర్లకు చేరుతుందని అంచనా అన్నారు. కేవలం ప్యాకేజింగ్ విభాగమే 2025 నాటికి 13.72 బిలియన్ల డాలర్ల మార్కెట్‌గా పెరుగనుందని పేర్కొన్నారు. టిష్యూ పేపర్ విభాగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇది 11 నుంచి 13 శాతం సీఏజీఆర్ వృద్ధిరేటును నమోదు చేస్తుందన్నారు. 2024లో పేపర్ ఎగుమతులు 9.96 బిలియన్ల డాలర్లకు తాకాయన్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతులలో న్యూస్‌ప్రింట్, స్పెషాలిటీ పేపర్లు ఉన్నాయన్నారు. ఇవి రూ.11,196 కోట్లుగా ఉందన్నారు. పేపర్ ఫౌండేషన్ పునర్వినియోగం, పర్యావరణ అనుకూల ఆవిష్కరణలు, సుస్థిరతకు తెలంగాణ ప్రభుత్వాన్ని విధానాత్మక సహకారాన్ని అందించమని కోరుతున్నామన్నారు. ఈ ఎక్స్‌పో ద్వారా భారతదేశాన్ని పర్యావరణహిత పేపర్ ఉత్పత్తిలో ప్రపంచ నాయకుడిగా ఉంచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐపీపీటీఏ జనరల్ సెక్రటరీ ఎంకే గోయల్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్, హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ నటరాజ్, ప్రాంప్ట్ ప్యాకేజింగ్ డైరెక్టర్ సోహన్ లాల్ దయామా, త్రి ఎం పేపర్ బోర్డ్స్ లిమిటెడ్ ఎండీ రుషభ్ షా, జానీ సేల్స్ డైరెక్టర్ అబియాలీ జానీ పాల్గొన్నారు

# బక్రీద్ పండుగ కు గార్బేజ్ కవర్స్ పంపిణీ చేసిన కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ...



కంటోన్మెంట్/ సికింద్రాబాద్ జూన్ 6 ( ప్రజా జ్యోతి) బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని సీతాఫల్మండి డివిజన్ ను పరిశుభ్రతగా ఉంచేందుకు స్వచ్ఛతను కాపాడేందుకు అవసరమైన గార్బేజ్ కవర్స్‌ను సీతాఫల్మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ శుక్రవారం మసీదు వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పండుగ రోజుల్లో మన పరిసరాల్లో పరిశుభ్రత అత్యంత అవసరం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుగానే చర్యలు తీసుకుంటున్నాం అని ఇప్పటికే జీహెచ్ఎంసీ శానిటేషన్ అధికారులను సమన్వయం చేస్తూ పారిశుద్ధ్య నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశాం అని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు మానవత్వానికి ప్రతీక, త్యాగానికి గుర్తుగా నిలిచే బక్రీద్ పండుగ అని అన్నారు స్థానిక ఎమ్మెల్యే పద్మారావు సహకారంతో చిలకలగూడ గ్రౌండ్ లో మేకల స్టాల్ సంబంధించి ఆ ఏర్పాట్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ నాయకులు జాకీర్,జహంగీర్,బాలాజీ,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# నేటి నుంచి బడి బాట కార్యక్రమం పై అవగాహన నిర్వహణ



కల్హే ర్ 6జూన్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ కృష్ణ చారి ఆధ్వర్యంలో నేటి నుంచి ప్రారంభమైన బడిబాట కార్యక్రమంపై చక్కని ప్రారంభించారు. 'బడిబాట తమ్ముడా.. బడిబాట చెల్లెలా.. బడీడు పిల్లలకై మన గల్లీకి వచ్చారో' అంటూ పాట పల్లవి దారా పాడుతూ . విలువలతో కూడిన విద్య ప్రభుత్వ బడిలో మాత్రమే ఉందన్నారు. ప్రైవేటు వద్దు.. సర్కారు బడి ముద్దు అంటూ ఆలపించారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు మరియు ప్రథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు స్థానిక నాయకులు ద్వారా బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా ఇంటింటికి చేరే విధంగా అందరూ కలిసికట్టుగా ఏ ఇంటిలో పిల్లవాడు చదువు రాలేదు అన్నట్టు ఉండకూడదు అనే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశాన్ని మరియు అందరికీ విద్య అందరికీ బుద్ధి అందరికీ సమానం అందే విధంగా అందరం ముందుండి బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు

# భూ సమస్యల పరిష్కార వేదికలు రెవెన్యూ సదస్సులు

**చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య**





చేవెళ్ల జూన్ 06(ప్రజా జ్యోతి): భూ సమస్యల పరిష్కారానికి భూ చట్టం రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఎమ్మార్వో ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణం, ఇబ్రహీంపల్లి వార్డులో,నయబ్ తహసిల్దార్ రాజేంద్ర ఆధ్వర్యంలో చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. చేవెళ్ల పట్టణంలో 8 ఇబ్రహీంపల్లి వార్డులో ఒకటి, కౌకుంట్ల గ్రామంలో 18 దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కృష్ణయ్య మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకో వాలన్నారు. గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తుల స్వీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గ్రామాలలో రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో,ఆగిరెడ్డి, పాటి దామోదర్ రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, మాజీ వార్డు మెంబర్ రవీందర్ గౌడ్, గ్రామస్తులు జగన్ గౌడ్,నర్సింలు, సత్యం మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రెవెన్యూ సదస్సులు నిర్వహించే గ్రామాలు**

చేవెళ్ల మండల పరిధిలోని గుండాల, రేగడి ఘనపూర్ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంద్రమ్మ ఇండ్లను పర్యవేక్షించిన నాణ్యత పై తనిఖీ

**ఎంపీడీవో రమేష్ బాబు..**



కల్హే ర్ 6.జూన్. (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని రాపర్తి గ్రామంలో శుక్రవారం కల్హే ర్ ఎంపీడీవో రమేష్ బాబు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంద్రమ్మ ఇండ్లు పురోగతికి సంబంధించి కల్హేర్ మండలంలోని రాపర్తి పైలట్ గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది లబ్ధిదారులు వారు నిర్మి స్తున్న ఇంద్రమ్మ యొక్క నిర్మాణ ప్రగతి వారికి అందుతున్న సహాయాన్ని ప్రభుత్వ అధికారుల యొక్క పర్యవేక్షణ వంటి విధులపై . సహాయం అందుకున్న లబ్ధిదారుల ద్వారా ప్రాపర్టీ గ్రామపంచాయతీ సెక్రటరీ తో కలిసి పర్యవేక్షణ చేయడం జరిగింది. పంచాయతీ కార్యదర్శితో, ఇంటి లబ్ధిదారుడితో కలిసి ఇంటి నిర్మాణం యొక్క పనులను అడిగి తెలుసుకోవడం జరిగింది ని తెలిపారు

## వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



రాయికోడ్ జూన్ 6 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని నాగ్వార్ గ్రామానికి చెందిన బేగరి విజయ్ కుమార్ (35)తండ్రి శంకర్ గత నెల 5వ తేదీన ఉదయం 11:30 సమయం నుండి కనిపించడం లేదని అతని భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నారాయణ తెలిపారు. అతని ఇంటి నుండి వెళ్లే సమయంలో ఏరుపు, తెలుపు లైన్ గల టీషర్ట్, చాక్లెట్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడని, ఎత్తు 5.4 ఫీట్లు కలడని పై ఫోటోలోని వ్యక్తి కనిపించినచో 8712656770, 8712656732 సమాచారం ఇవ్వగలరని కోరారు.

## భూ భారతితో రైతుల భూ సమస్యలకు పరిష్కారం..!

**మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్**



నందిగామ, జూన్ 06(ప్రజాజ్యోతి): రైతుల భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి ఉపయోగపడుతుందని ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి తో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామయ్య, ఆర్ ఐ శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ వేలంలో

# రెండున్నర లక్షలు పలికిన మేక పోతులు



సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్.6 ( ప్రజా జ్యోతి ) ముస్లిం లు రంజాన్ పండుగ తరువాత ఎంతో వైభవంగా బక్రీద్ పండుగను జరుపుకుంటారు ఈ క్రమం లో బక్రీద్ సందర్భంగా మేక పోతు , గొర్రెలను బోయినపల్లి లోని పెన్షన్ లైన్ లో వేలం వేస్తుంటారు .అందులో ఒకటి కర్ణాటక జాతికి చెందిన ఆంటెల్ మేక పోతు . దీని ధర వేలు .. లక్ష .. రూపాయలు అనుకుంటే పొరపాటే ఈ ఆంటెల్ మేక పోతు ధర అక్షరాలా రెండున్నర లక్షల రూపాయలు పలికింది . ఇది బోయినపల్లిలోని అజ్వా ఎక్సటిక్ ఫామ్ కు చెందిన మేకపోతు. పంజాబ్, కర్ణా టక, మహారాష్ట్ర, అజ్మీర్, గుంటూరు, బంగ్లాదేశ్, బెంగాల్ ల తో పాటు పలు ప్రాంతాలకు చెందిన బ్రీడ్ మేకపోతులను ఈ ఫామ్లో ప్రతి సంవత్సరం బక్రీద్ పండుగ కోసం ప్రత్యేకంగా పెంచుతున్నట్లు నిర్వాహకుడు షకీబ్ తెలిపారు. ఇవి 120 నుండి 150 కిలోలపైనే బరువు తూగుతాయన్నారు. బక్రీద్ను పురస్కరించుకుని బోయినపల్లిలోని పెన్షన్ లైన్లోని ఫామ్లో ఏర్పాటు చేసిన వీటి ప్రదర్శన విక్రయాలను శుక్రవారం కంటో న్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ప్రారంభించారు. అయితే గత సంవత్సరం అజ్మీర్ బ్రీడ్ తెల్లవి, నల్ల మేకలకు బాగా డిమాండు వచ్చింది కానీ ఈ సారి కర్ణాటక కు ఆంటెల్ మేక పోతు ధర అక్షరాలా రెండున్నర లక్షల రూపాయలు పలికింది అయితే ఈ వేలం పాటను తిలకించడానికి నగరం నలుమూలలనుడే కాకుండా వివిధ జిల్లా లనుండి పెద్ద సంఖ్యలో ముస్లిం లు వచ్చి ఈ వేలం పాటలో ఫల్గుణి వారి వారి అందుబాటు ధరలకు మేక పోతులను గొర్రెలను కొనుగోలు చేయడం విశేషం . ఈ సందర్భంగా నిర్వాహకుడు షకీబ్ మాట్లాడుతూ .. ప్రతి ఏటా బక్రీద్ పండుగ కోసం ప్రత్యేకంగా వివిధ రకాల మేక పోతు , గొర్రెలను పెంచి బక్రీద్ పండుగ ముందు రోజు వేలం వేస్తుండటం అని తెలిపారు , అంతేకాకుండా పండుగను పురస్కరించుకుని కాని ప్రత్యక మేక పోతు , గొర్రెలను కోసి వాటిని కేవలం బిర్యాని వంట చేసి కులమతాలకు అతీతంగా నిరుపేదలకు పంచిపెట్టడం జరుగుతుందని తెలిపారు .

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు సొంతింటి కలలు సాకారం

**యెన్నెపల్లి మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి**





మొయినాబాద్: జూన్ 06( ప్రజా జ్యోతి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు సొంతింటి కలలు సాకారం చేయటం ప్రభుత్వ లక్ష్యమని యెన్నెపల్లి మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి అన్నారు, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్నెపల్లి వార్డులో నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన, మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... పేద ప్రజల కలలు సహకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు, అయితే ఇల్లు నిర్మించుకునే వారికి నిధులు విడుదల చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు, అన్ని రకాలుగా ప్రభుత్వం నిధులు ఇండ్ల నిర్మాణం కోసం విడుదల చేస్తుందని, అని కూడా చెప్పారు, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, బిల్ కలెక్టర్ రంజిత్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ మాధవి, యెన్నెపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాలటి రాజేష్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావలి రమేష్ ముదిరాజ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు బిక్షపతి ముదిరాజ్, ఈదులకంటి వెంకటేష్, బక్క విజయ్ కుమార్, ఆంజనేయులు, టైలర్ రాములు, పెంద్యాల వెంకటేష్, జెల్లల మహిపాల్ యాదవ్, న్యాలటి మహిపాల్, చేవెళ్ల అనిల్, మైమొద్, ఈదులకంటి కుమార్, కావలి శ్రీకాంత్, పెంద్యాల మల్లేష్, బత్తుల అరుణ, న్యాలటి మోహన్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు,

## ఈనెల 10న గద్వాలలో రాష్ట్ర స్థాయి సందరాళ్ల పోటీలు

**నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో**

**జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ జన్మదినం సందర్భంగా సందేరాళ్ళ పోటీలు**




గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 06: గద్వాల జిల్లా కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయం నందు జిల్లా నాయకులు మాట్లాడుతూ..ఈనెల10న జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ జన్మదినం సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయం నందు రాష్ట్ర స్థాయి సందరాళ్ళ పోటీలను నిర్వహించడం జరుగుతుందని సందెరాళ్ళ పోటీ నిర్వహణ సమన్వయకర్త భూపతి నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ నెల 10న మధ్యాహ్నం 12 గంటలకు నడిగడ్డ తెలంగాణ,కర్ణాటక,ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్రలకు చెందిన వారు కూడా ఈ పోటీలో పాల్గొనవచ్చని విజేతలకు మొదటి,రెండవ,మూడవ,నాలుగవ స్థాయిలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.గెలుపొందిన విజేతలకు ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాడు సమితి జిల్లా నాయకులు వెంకట్రాములు,మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, నాయకులు కార్తీక్, చిన్న రాముడు,బీసన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

## తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్



వెల్దుర్తి (ప్రజా జ్యోతి) జూన్ 6 వెల్దుర్తి మండలంలోని పంతులుపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల భద్రతపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. రహదారి నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించ వచ్చని అన్నారు. ఆటోలు ఓవర్ లోడింగు చేయవద్దని సూచించారు. అతివేగం ప్రమాదాలకు కారణమని అన్నారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు తీసుకోవడం నేరమన్నారు. మైనర్ పిల్లలకు తమ వాహనాలు ఇవ్వటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. త్రిబుల్ రైడింగ్ చట్టరీత్యా నేరం అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేసేవారిపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అవగాహనతో వాహనాలు నడపుకోవాలని అన్నారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలతో పాటు ఎలాంటి అనుమతి లేని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు, పత్రాలు లేని వాహనాలను నడపకూడదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడిపితు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# రామయంపేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రచార వాల్ పోస్టర్ ఆవిష్కరణ

## తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి



తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 6 రాష్ట్ర ప్రభుత్వం క్రొత్తగా రామాయంపేటలో ప్రారంభించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రచార గోడ పోస్టర్ శుక్రవారం తూప్రాన్ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో జయ చంద్రారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలేజీ ప్రత్యేకతలపై వివరిస్తూ, అనుభవం, అంకితభావం, కల్గిన బోధనా సిబ్బందితో విద్యార్థులకు కంప్యూటర్ అవగాహన కార్యక్రమాలు, సర్వతో ముఖాభివృద్ధికై వ్యక్తిత్వ వికాస నిపుణులచే ప్రత్యేక తరగతులు ఉన్నాయన్నారు, పోటీ పరీక్షలకు గైడెన్స్, ఉచిత శిక్షణ, అన్ని రకాల కోర్సులతో పాటు ఎంఓసి మాసివ్, ఓపెన్ ఆన్లైన్ కోర్సు, స్వయం కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు, ఇందులో రామాయంపేట పరిసర ప్రాంతంలోని చేగుంట నార్సింగి, తూప్రాన్ పట్టణ ప్రాంతంలో గల ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. హుస్సేన్, అధ్యాపకులైన భరత్ కుమార్, జువాలజీ వెంకటేశం, ఫిజిక్స్ రాజు, కామర్స్ సుజాత, హిస్టరీ భవాని, నవీన్, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# విత్తనాల ఎంపికలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

## వ్యవసాయ అధికారి రాజేష్



అల్లాదుర్గం జూన్ 06 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. విత్తనాల ఎంపికలో రైతులు జాగ్రత్తలు, మెలుకువల గురించి వివిధ గ్రామాల రైతులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని బహిరన్ దిబ్బ గ్రామంలో అవగాహన కార్యక్రమంలో ఏవో రాజేష్ మాట్లాడుతూ విత్తన ప్యాకెట్లపై గడువు, తయారు తేదీ, లాట్ నెంబర్ చూసుకోవాలని రైతులకు సూచించారు. బిల్లులో అన్ని వివరాలు రాయించుకొని, పంటలు పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని పేర్కొన్నారు. ఎక్కడినుండో వచ్చిన వ్యక్తుల నుండి విత్తనాలు విక్రయించరాదని, విత్తనాల ప్యాకెట్ లేబుల్ లేని వాటిని కొనరాదని సూచించారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా తక్కువ ధరకు విత్తనాలు అమ్ముతామని అంటే వ్యవసాయ అధికారులకు, సమాచారం ఇవ్వాలని, వారిపై పోలీస్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాజు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

## జిల్లా అదనపు కలెక్టర్ ఎమ్ నాగేష్



వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 6 పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. వెల్దుర్తి మండలంలోని అందుగులపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులను ఆయన సందర్శించి సదస్సు నడుస్తున్న తీరును, వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ అవకాశాన్ని జిల్లాలోని అన్ని మండలాల రైతులు, ప్రజలు వినియోగించుకుని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తో పాటు వెల్దుర్తి తహసీల్దార్ బాల లక్ష్మి, ఆర్ఐ నర్సింగ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహన

## మున్సిపల్ కమిషనర్ గణేష్



తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 6 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల శుభ్రత ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో తడి పొడి చెత్త పై మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి అవగాహన కల్పించారు. అనంతరం గడప గడపకు తిరుగుతూ మంచినీటి నల్ల కనెక్షన్ గూర్చి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి పన్నుల విషయంలో మొండి బకాయిలు ఉన్న వారికి నోటీసులను, ట్రేడ్ లైసెన్స్ లేని దుకాణదారులకు ట్రేడ్ అనుమతులను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిడిఎంఎ అసిస్టెంట్ డైరెక్టర్ రిషికేశవ్, శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి.

## ఎంఈఓ ధనుంజయ గౌడ్



అల్లాదుర్గం జూన్ 06 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. బడిడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరుతూ శుక్రవారం అల్లాదుర్గం మండలంలోని గొల్ల కుంట తండా పంచాయతీలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో పంపకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో.. అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ ప్రధానోపాధ్యాయులు కార్యదర్శి ప్రియాంక తదితరులు ఉన్నారు

# సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డికి సీఐగా పదోన్నతి



సిర్గాపూర్ మండలం జూన్ 06(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకట్ రెడ్డికి సిఐ పదోన్నతి లభించింది. ఈ మేరకు మల్టీ జోన్-2 ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈయన గతంలో కల్హేర్, నారాయణఖేడ్, రాయికోడ్ తదితర పోలీస్ స్టేషన్లలో ఎక్కడ పని చేసిన ప్రజల గుండెల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఎస్సై. గత ఏడాది నుంచి సిర్గాపూర్ ఎస్సైగా కొనసాగుతున్నారు. సిఐ ప్రమోషన్ రావడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఈయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



సిర్గాపూర్ జూన్ 06(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతన ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సిర్గాపూర్ డిప్యూటీ తహసీల్దార్ హేమంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం కడ్పల్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ.. భూ రికార్డులలో పేరు తప్పులు, భూ సేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సదస్సులలో స్వీకరించి పరిష్కారించడం జరుగుతుందని తెలిపారు. ఆయనతో పాటు సిబ్బంది హన్మంతు, కార్యక్రమంలో యాదవ్ రెడ్డి, మనోహర్, శ్రీను, గ్రామ పెద్దలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం స్పాట్ గా మారనున్న నల్లవాగు జలాశయం



సిర్గాపూర్ జూన్ 06(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానాబాద్) ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి ప్రాజెక్ట్ ను సందర్శించిన సమయంలో మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తరుణ్ ముదిరాజ్ ఎమ్మెల్యేతో మాట్లాడి జిల్లాలోనే ఏకైక మధ్యతరహా ప్రాజెక్ట్ అయినా నల్లవాగు ప్రాజెక్ట్ లో బోటింగ్, పరిసర ప్రాంతంలో పార్కు ఏర్పాటుచేసి నల్లవాగు నీ పర్యాటక కేంద్రంగా మారిస్తే ఈ ప్రాంత అభివృద్ధితో పాటు చిన్న సన్నకారు వ్యాపారులకు ఉపాధి కల్పించిన వారవుతామని తెలపడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఈ ప్రాజెక్ట్ ను త్వరలోనే బహుసుందరికంగా మార్చి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతానని మాట ఇవ్వడం జరిగింది. వారితో పాటు ఇరిగేషన్ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనీష్ పాటిల్, కడ్పల్ యాదవ్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్యాం ప్రసాద్ ముదిరాజ్, జైరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గురు పీఠం వ్యవస్థాపకులు



శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 06 శివ్వంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో గల గురు పీఠం లో జరిగిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ గత మూడు రోజులుగా కనుల పండుగగా అంగరంగ వైభవంగా అద్భుతం అమోఘం అన్న రీతిగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని విచ్చేసిన శాస్త్ర పండితులు గణపతి శర్మ వేద పండితులు వామన శర్మ ఆధ్వర్యంలో రెండు రోజులు హోమ కార్యక్రమాలు మూడవ రోజు అయిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు చాలా కనుల పండగ జరిగాయి.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవస్థాపకులు శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ పూజా కార్యక్రమానికి అవసరమయ్యే సముద్ర జలాలను ఎలా తేవాలి అన్న ఆలోచనలో ఉండగా తనకు సాయిబాబా దత్తాత్రేయ స్వామి అనుగ్రహంతో అందరూ సహకరించి సకాలంలో అన్ని చేకూరాలని అన్ని పనులు సకాలంలో పూర్తి అయ్యి కార్యక్రమం విజయవంతంగా జరిగిందని ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులు ప్రభుత్వ సలహాదారుడు కే సి వేణుగోపాల్,నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి,సీఐ రంగా కృష్ణ గౌడ్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,మైనంపల్లి హనుమంతరావు,డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి,శివ్వంపేట ఎమ్మార్వో కమలాద్రి,శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పబ్బ రమేష్ గుప్తా,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్,శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు రమాదేవి సూర్యం కుమార్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,పబ్బ మహేష్ గుప్తా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సంతోష్ గుప్త,మారెళ్ళ మోహన్రావు,నోముల హనుమాన్,రాజ్యం బిక్షపతి,శాస్త్రుల వామన్ శర్మ,కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్,

వేద పండితులు మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్ లకు ఇక కృతజ్ఞతలు తెలుపుతూ వారికి దత్తాత్రేయ స్వామి మరియు సాయిబాబా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారిని ఆయురారోగ్యాలతో దీవించాలని ఈ సందర్భంగా ఆయన మీడియాతో తెలిపారు

# బషీరాబాద్ మండలంలో బిజెపి మండల కార్యశాల సమావేశంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి





బషీరాబాద్ జూన్ 06 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రోజు బషీరాబాద్ మండల బిజెపి కార్యాశాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు జగన్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలే భారతదేశం వైపు చూసే విధంగా 11 ఏళ్ల మోడీ ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. మోడీ నాయకత్వంలో ఇండియా ప్రగతిలో మౌలికమైన మార్పులు చోటు చేసుకున్నాయని దేశం యొక్క శక్తిని ప్రపంచానికి తెలియజేసినట్లు పేర్కొన్నారు, ఆపరేషన్ సింధూర్ విజయం చరిత్రాత్మక విజయం సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి సీనియర్ నాయకులు రాజ్ కుమార్ కులకర్ణ, గిరిజాపురం రాఘవేందర్, ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్, వెంకటేష్, బూత్ అధ్యక్షులు, మండల బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే బడిబాట లక్ష్యం

## మండల విద్యాధికారి దూసరాములు





బషీరాబాద్ జూన్ 06 ప్రజా జ్యోతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే పాఠశాలకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల విద్యాధికారి దూసరాములు అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఏర్పాటుచేసిన గ్రామసభలో మండల విద్యాధికారి దూసరాములు, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఎంపీడీవో విజయ్ కుమార్ , ఏపీఓ పద్మారావు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం సి చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంలో మండల విద్యాధికారి మాట్లాడుతు ఈనెల 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాలు ఉంటాయి ప్రభుత్వం పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు ప్రచారం చేస్తూ విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా అందరు సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య మాత్రమే సాధ్యమని విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా సర్కారు బదుల్లో సౌకర్యాలు మెరుగుపరిచి ఊరువాడ తిరిగి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య తోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత దుస్తులు, మధ్యాహ్న భోజన, విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం తో పాటు నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నారని అన్నారు. బడి బయట ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బాయ్స్ హై స్కూల్ గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ,వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నాగరాజ్, శేషగిరి, సాజిద బేగం, మాజీ సర్పంచ్ జయమ్మ నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**మోమిన్ పెట్ తహసిల్దార్ రవీందర్**



మోమిన్ పెట్ జూన్ 6 (ప్రజా జ్యోతి) మోమిన్ పెట్భూ సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని మోమిన్ పెట్ మండల తహసిల్దార్ రవీందర్ పేర్కొన్నారు. మోమిన్ పెట్ మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న నేపథ్యంలో మోమిన్ పెట్ మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో మరియు కాసుల బాధ గ్రామ పంచాయతీ పరిధిలో తహసిల్దార్ రవీందర్,డిప్యూటీ తాసిల్దార్ సురేష్ కుమార్ ఆర్ ఐ గోవర్ధన్ గౌడ్.ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి అనే కొత్త చట్టాన్ని రూపొందించి రైతులకు సులభతరంగా భూ సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించి రైతుల వద్దకే వచ్చి చట్టాలపై అవగాహన కల్పిస్తూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు పెట్టి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు మంచి అవకాశం అని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు మోమిన్ పెట్ మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో మరియు కాసుల బాధగ్రామ పంచాయతీల పరిధిలో రైతులు ఇచ్చిన అర్జీలను రెవెన్యూ అధికారులు తీసుకున్నారు.

బూరుగుపల్లిగ్రామంలో -28 దరఖాస్తులు కాసులాబాద్ గ్రామంలో - 29 దరఖాస్తులువచ్చినట్టు వారు తెలిపారు. రాగా వాటిలో మిస్సింగ్ సర్వే నెంబర్ లు,పెండింగ్ కొటేషన్, డిఎస్ పెండింగ్, పట్టాదారు పేరు/విస్తీర్ణం సవరణ,విరాసత్,

నిషేధిత జాబితా తొలగింపు ఇతర సమస్యలు ఇలాంటివి అర్జీలను స్వీకరించి వాటిలో తహసిల్దార్ స్థాయిలో ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించామని మిగతా ఉన్న సమస్యలను పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సరితఅలివేలు రఘురెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# వికారాబాద్ బ్యాంకుల చుట్టూ తిష్ట వేస్తున్న మహిళా దొంగలు


**పెన్షన్ డబ్బులు డ్రా చేస్తున్న వృద్ధులను టార్గెట్**

**డబ్బులు డ్రా చేసుకుని మెడికల్ షాప్ లో మందులు తీసుకుంటుండగా 50వేలు చోరిచేసిన లేడీస్**

**వికారాబాద్ పిఎస్ లో ఫిర్యాదు చేసిన బాధితుడు**

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 06(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా కేంద్రంలో బ్యాంకులలో డబ్బులు డ్రా చేస్తున్న వృద్ధులను, మహిళలను టార్గెట్ చేసి డబ్బులు దోచేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ధారూర్ మండలం కెరెల్లి గ్రామానికి చెందిన బాధితుడు అనంతయ్య, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... శుక్రవారం వికారాబాద్ ఎస్బిఐ బ్యాంకులో డబ్బులు డ్రా చేసుకున్నంత సేపు రిటైర్డ్ గ్రూప్ ఫోర్త్ ఎంప్లాయ్ ని గమనించిన ముగ్గురు మహిళలు వృద్ధుడు మెడికల్ షాప్ కు వెళ్లేంతవరకు అనుసరించి మందులు తీసుకునే లోపు బ్యాగులో నుండి డబ్బులు తస్కరించి వెళ్లిపోయారు. మెడికల్ షాపు యజమాని వెంటనే సీసీ పుటేజీ పరిశీలించగా డబ్బులు తస్కరించిన మహిళల ఫోటోలు స్పష్టంగా కనిపించాయి. విషయం తెలుసుకున్న బ్యాంకు సిబ్బంది బ్యాంకులో సిసి పుటేజ్ పరిశీలించగా చాలాసేపటినుండి ముగ్గురు మహిళలు డబ్బులు డ్రా చేస్తున్న వృద్ధుడిని



గమనించినట్లు బ్యాంకు సిసి కెమెరాలలో నిక్షిప్తమయింది. ఈ విషయంపై బాధితుడు కుటుంబ అవసరాల కోసం డ్రా చేసుకున్న డబ్బులను దొంగిలించారని తనకు న్యాయం చేయాలని వికారాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వికారాబాద్ సిఐ భీమ్ కుమార్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్, జూన్ 06 (ప్రజా జ్యోతి):ఈద్ అల్-అధా త్యాగం, నిస్వార్థ సేవ, సోదరభావాన్ని చాటిచెప్పే బక్రీద్ (ఈద్ అల్-అధా) పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రజలందరి మధ్య శాంతి, సామరస్యం, ఐక్యతను పెంపొందించాలని ఆకాంక్షించారు. "బక్రీద్




పండుగ మనకు త్యాగం యొక్క గొప్పతనం తో పాటు నిరుపేద ప్రజల పట్ల దయను గుర్తు చేస్తుందని తెలిపారు. మనం ఒకరికొకరు సహాయం చేసుకుంటూ, సమాజంలో ప్రేమను, ఆనందాన్ని పంచుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.ఈ పండుగ వారి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని, పండుగ సందర్భంగా, సామరస్యపూర్వక వాతావరణంలో పండుగను జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# కడ్పల్ లో బడిబాట కార్యక్రమం



సిర్గాపూర్ జూన్ 06 (ప్రజా జ్యోతి) : సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలసి బడి-బాట కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నుండి బడి-బాట కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ బడిబాట కార్యక్రమంలో భాగంగా సిర్గాపూర్ మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు బడిబాట యొక్క ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, దుస్తులు, డిజిటల్ విద్య, గ్రామంలో గల ప్రతి ఇంటిని సర్వే చేస్తూ ప్రతి ఇంటినీ సందర్శించి బడిఈడు పిల్లలను గుర్తించాలని, బడి లో చేర్పుకోవడం మరియు ప్రైవేట్ పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాన్నారు.

# బడీడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి

**ఎంఈఓ సుజాత**





టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండల పరిధిలోని బొద్మట్ పల్లి లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఇందులో బాగంగా వీధుల గుండా ర్యాలీ తీసి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుజాత మాట్లాడుతూ బడీడు పిల్లల్ని బడిలో చేర్పించాలని అందులో ముఖ్యంగా ప్రభుత్వ బడిలో చేర్పించాలని ప్రభుత్వ బడిలో సంఖ్య పెంచాలని ప్రైవేట్ బడులకు ధీటుగా ప్రభుత్వ బడులు నిర్వహిస్తున్నామని అందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా వసతులు కల్పిస్తుందని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని గ్రామాల్లో ప్రైవేట్ బడులకు పిల్లల్ని పంపించకుండా ప్రభుత్వ బడిలోకి చేర్పించే విధంగా తల్లిదండ్రులు, గ్రామస్తులు సహకరించాలని వారు కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొద్మట్ పల్లిలో ఉపాధ్యాయులు వంద శాతం రిజల్ట్ తేవడంలో ఎంతో కృషి చేశారని విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు తీసుకున్న శ్రద్ధకు ఈ రిజల్ట్ నిదర్శనమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కే .మౌనిక,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు స్వప్న ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సాజిద్ పాషా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోటంగారి యాదమ్మ,ఉపాధ్యాయులు కృష్ణ, అశోక్ ,దశరథ్ ,లత, మౌలానా ,అశోక్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి.

**ఆర్డీవో రమాదేవి**




**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని బొడ్మట్ పల్లి, బర్దిపూర్ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సును ఆర్డీవో రమాదేవి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూభారతి చట్టం ప్రజలందరి భూ సమస్యలను తీర్చడానికి అనుకూలంగా ఉందని ప్రజలందరూ ఈ సదస్సును సద్వినియోగం చేసుకొని భూ సమస్యలకు అధికారుల ద్వారా పరిష్కారం పొందాలని ఆర్డిఓ రమాదేవి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి తులసి రామ్ రెవెన్యూ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిపాట కార్యక్రమం ప్రారంభం




**బషీరాబాద్ జూన్ 06 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం జీవన్గి జడ్.పి.హెచ్.ఎస్, యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శుక్రవారం రోజు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం గ్రామంలో వాడవాడలో ఉపాధ్యాయులు, టీచర్స్, విద్యార్థులు, బ్యానర్ పట్టుకుని ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఈనెల 6 నుంచి 19 వరకు కార్యక్రమం ఉంటుందని అన్నారు. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉంటుందని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ప్రతి సంవత్సరం ప్రతి విద్యార్థికి రెండు జతల ఉచిత దుస్తులు మధ్యాహ్న భోజనం ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని అన్నారు. అనుభవం గల ఉపాధ్యాయులు బోధించడానికి ఉన్నారని గ్రామంలో విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, టీచర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**రాయికోడ్ జూన్ 6 (ప్రజా జ్యోతి)** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన రాయికోడ్ మండల పరిధిలోని శంషుద్దీన్ పూర్ గ్రామ శివారులో గురువారం రాత్రి 8:30 సమయంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. జహీరాబాద్ గ్రామానికి చెందిన చుట్టాకుల రమేష్(35) వారి అక్క అయిన ఈడిగి పాపమ్మ వారి నగ్వార్ గ్రామానికి వస్తుండగా హేర్గిగా కారు అతివేగంతో వచ్చి ఢీ కొట్టింది. తీవ్ర గాయాలతో వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి ఒకటిన్నర సమయంలో చనిపోయినట్లు అన్నారు. అతని అక్క పాపమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## ఇండస్ట్రీస్‌లలో సంభవించే అగ్ని ప్రమాదాలపై ఫైర్ సేఫ్టీ అవగాహన



**పరిగి, జూన్ 06 (ప్రజాజ్యోతి) :** అగ్నిమాపక శాఖ ప్రతి వారం జరిపే ఫైర్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో భాగంగా 6 జూన్ శుక్రవారం రూఫ్ ఖాన్ పేట్ లోని న్యూ ఇండియన్ ఇండస్ట్రీస్ (రైస్ మిల్) డిసియంఎస్ సంతోష్ యజమానికి సిబ్బందికి కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో భాగంగా గోదాముల్లో రైస్ మిల్లులలో ముఖ్యంగా ఇండస్ట్రీస్ లో సంభవించే అగ్ని ప్రమాదంలో ప్రాణాంతక ఎక్స్ ప్లోజర్, కెమికల్స్ మంటలు సంభవించినప్పుడు తీసుకొనే జాగ్రత్తలు, ఆయిల్స్ గ్రీజులు పెయింట్స్ వంటి వాటిలో నీటిని కాకుండా ప్రాణవాయువును అందకుండా కార్బన్ డైఆక్సైడ్, డిసిపి(డ్రై కెమికల్ పౌడర్) ఫామ్ ను ఉపయోగించాలని సూచించారు. దట్టమైన పొగ ఆవిర్భవించకుండా వెంటిలేషన్ ఏర్పాటు చేసుకోవాలని, పొగలో చిక్కుకున్న వ్యక్తులను పొగ పీల్చుకొని స్పృహ కోల్పోకుండా నేల అడుగుభాగానా వెళ్తూ వారిని గుర్తించి బయటికి తీసుకురావాలని తెలిపారు. గ్యాసెస్ లాంటివి ఏవైనా విస్తరించి ఉన్నప్పుడు ఎటువంటి విద్యుత్ అరికరాలు ముట్టుకోకుండా వెంటిలేషన్ చేసుకోవాలి అని, అక్కడే చిక్కుకున్న వ్యక్తులను బయటికి మైదాన ప్రాంతాల్లోకి తీసుకెళ్లాలని, మంటలు అంటుకున్న వ్యక్తిని పట్టుకోకుండా స్టాప్, డ్రాప్, రోల్ పద్ధతిన వ్యక్తిని ఆపి పడుకోబెట్టి దొర్లించడం వంటివి చెయ్యాలని తద్వారా ప్రాణవాయువు అందక మంటలు ఆరిపోతాయని తెలిపారు. విషవాయువులు పీల్చుకున్న వ్యక్తులకు కృత్రిమ పద్ధతిలో ఛాతీపై చేతులతో వత్తిడి పెంచడం ద్వారా విషవాయువులు బయటకి వచ్చి వ్యక్తికి కొంత ఊరట కలిగి వైద్యుల చికిత్సకు సహాయకారిగా ఉపకరిస్తుందని సేవ్యా నాయక్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ తెలిపారు. ఈ విధంగా మంటలు ఏర్పడు విధానం, ఆర్పివేయు పద్ధతులను గురించి అవగాహన కల్పించారు.

అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక అగ్నిమాపక కేంద్రం నంబర్ 8712699358 లేదా 101 కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సేవ్యా నాయక్, ఫైర్ సిబ్బంది పి. ఆంజనేయులు కె. క్రిష్ణ రెడ్డి, యం.నిరంజన్, బి.వెంకటయ్య పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీలో వేలిముద్ర ఒకేసారి పెట్టేవిదంగా చర్యలు తీసుకోవాలి

**సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్**



**చేర్యాల జూన్6(ప్రజాజ్యోతి):** చేర్యాల మండల పరిధిలోని శభాష్ గూడెం గ్రామంలో శుక్రవారం సిపిఎం గ్రామ శాఖ సమావేశం దాసరి కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పంపిణీ విషయంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా,ఒకేసారి మూడు నెలల రేషన్ ఇవ్వడం,ఆరు సార్లు వేలి ముద్రలు పెట్టడం వల్ల రేషన్ లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రజా పంపిణీ వ్యవస్థ ను పటిష్ఠ పరిచి సరైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని రేషన్ లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా రేషన్ పంపిణీ చేయాలని అధికారులను కోరారు. బియ్యం కోసం ఇల్లు, పనులను వదులుకొని రాత్రి 9 గంటల వరకు రేషన్ షాపులు వద్ద పడిగాపులు పడవలసి వస్తుందన్నారు.రేషన్ షాపుల వద్ద తాగడానికి మంచి నీళ్ళు, టెంట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య, శాఖ కార్యదర్శి ధండ్ల రమేశ్,మాజీ శాఖ కార్యదర్శులు గందాల బాలు, దాసరి కనకయ్య, పార్టీ సభ్యులు బండకింది సంపత్, బొడ్డు నగేష్, బొడ్డు ప్రకాష్, గోలుసుల సురేష్, ధండ్ల కొమురయ్య, గంధాల క్రిష్ణ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ సహాయం నిరుపేదలకు ఆరోగ్య ప్రదాయిని

**140 మంది లబ్ధిదారులకు రూ.51 లక్షల చెక్కులు పంపిణీ**

**తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**





**తాండూరు జూన్ 6,ప్రజా జ్యోతి: -** ముఖ్యమంత్రి సహా య నిధి పథకం ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం నిరుపేదలకు ఆరోగ్య ప్రదాయిని అని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రోజు తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గ పరిధిలోని బషీరాబాద్, యాలాల్, పెద్దేముల్, తాండూరు మండలాలతోపాటు పట్టణానికి చెందిన 140 మంది లబ్ధిదారులకు రూ. 52 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా విడుదలైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో వివిధ ఆసుపత్రిలలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రోగుల కుటుంబాలకు ఆర్థిక సహాయం కోసం అర్జీ పెట్టుకున్న వారికి సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఎవరైనా పేదవారు అనివార్య పరిస్థితులలో ప్రైవేట్ ఆసుపత్రులలో చేరి ఆర్థిక ఇబ్బందులకు గురైతే వారికోసం ప్రభుత్వ ఆసుపత్రిలోనే కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందించేతుకు కూడా ఏర్పాట్లు ఉన్నాయన్నారు.ఈ సేవలను పేదవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గ్రామ ప్రజలు దేవుని ఆశీర్వాదంతో

# పాడి పంటలు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి



**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**రాయపోల్ జూన్ 6 ప్రజా జ్యోతి** ఆరేపల్లి గ్రామ ప్రజలందరూ దేవుడి ఆశీర్వాదంతో సుఖ సంతోషాలతో, పాడిపంటలతో సమృద్ధిగా జీవించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే, చైర్మన్ పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ చేపట్టడం సంతోష కరమన్నారు. తెలంగాణ రాష్ట్రం సాంస్కృతి సాంప్రదాయాలకు పెట్టింది పేరు అని, గ్రామాలలో ప్రజలు కులమత బేధాలు లేకుండా కలిసిమెలిసి ఉండడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయన్నారు. ఈ సంవత్సరం వానాకాలంలో వర్షాలు సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు బంగారు పంటలు పండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఆరేపల్లి గ్రామ ప్రజలు అదరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉల్లాసంగా ఉత్సవాలు నిర్వహించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, నియోజకవర్గ బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ లు కరుణాకర్, మల్లాగౌడ్, గ్రామ అధ్యక్షులు యాదగిరి, బాల్ నర్స్, నాయకులు మల్లేశం, బాగిరెడ్డి, మురళి గౌడ్, భాస్కర్, ఎల్లయ్య, నందు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# నైబర్ హుడ్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్06:** నారాయణపేట జిల్లాలోని కోస్గి పట్టణంలో డి ఆర్ డి ఏ (సెర్ఫ్) సహాయంతో నిర్వహిస్తున్న నైబర్ హుడ్ కేంద్రాన్ని, అలాగే జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్సెస్ కేంద్రాన్ని శుక్రవారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ సందర్శించారు. అయితే ఈ రెండు కేంద్రాలు కూడా దివ్యాంగుల కోసం పనిచేస్తుండగా, రెండింటిని ఒకే గొడుగు కిందకు తెచ్చే ప్రయత్నంలో భాగంగా కోస్గి మండలంలో గల బీసీ కాలనీలోని ఎంపీ పీ ఎస్ నాన్ ఐ ఈ ఆర్ సి కేంద్రాన్ని, నైబర్ హుడ్ సెంటర్ రెండింటిని క్లబ్ చేసి అక్కడే 5 నుంచి 55 ఏళ్ల వయసు గల దివ్యాంగులకు విద్యతోపాటు ప్రత్యేక సేవలు అందిం చుటకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయటం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు తెలిపారు. ఆ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ అక్కడ జరుగుతున్న కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. వారికి అందుతున్న సేవలు, వసతులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు, సీఎమ్ఓ రాజేంద్రకుమార్, మధ్యాహ్న భోజన పథకం సమన్వయకర్త యాదయ్య శెట్టి, డిపిఎం ఆనందం, తహసిల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో ప్రత్యామ్నాయ వివాద పరిష్కార మార్గం

**సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వింధ్య నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్06:** నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ఉద్దేశించి పోలీస్ ఆఫీసర్స్ తో సీనియర్ సివిల్ జడ్జి మరియు లీగల్ సర్వీసెస్ కార్యదర్శి శ్రీమతి వింధ్య నాయక్ గారు మాట్లాడుతూ..రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని న్యాయమూర్తి తెలిపారు. తదుపరి నారాయణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న మరియు ఇదివరకు ఇచ్చిన 6500 కేసులను టార్గెట్ దృష్టిలో పెట్టుకొని ఎన్ని కేసులను డిస్పోసల్ గురించి ఆరాదీశారు ఇచ్చిన టార్గెట్ ను కేసులని డిస్పోజల్ చేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని ఈ లోక్ అదాలత్ లో త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు.

త్వరగా పెండింగ్లో ఉన్న కేసులని ఈ లోక్ అదాలత్ చర్యలు తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏజెండా లోని అంశాలను క్రిమినల్ కాంపౌండ్డబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, కేసులను, %చీ×% ఆక్ట్ పెండింగ్ లో ఉన్నాయా చర్చించారు పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్క కేసు ఈ లోక దాతలు డిస్పోసల్ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ గారు, మరియు పోలీస్ అధికారులు , లైసెన్ ఆఫీసర్ కృష్ణయ్య, కోర్ట్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# వృద్ధుడు మృతి



**రాయపోల్ జూన్ 6 ప్రజా జ్యోతి** అనారోగ్య సమస్యలు వెంటాడుతుండడంతోపాటు గతంలో గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ ఉద్యోగాలు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తొలగించడంతో మనస్థాపం చెంది వృద్ధుడు మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అనాజీపూర్ గ్రామానికి చెందిన మన్నె గోపయ్య (70) గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూన్నాడు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలోని వీఆర్ఏ ఉద్యోగాలను తొలగించడంతో తరచూ బాధపడుతుండేవాడు. ఈ రెండు సమస్యల విషయంలో జీవితంపై విరక్తిచెంది

ఈ నెల 4 వ తేదీన ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఆ రోజు నుంచిహొకుటుంబ సభ్యులు చుట్టూ పక్కల గ్రామాలు, బంధువుల ఇండ్లలో వెతికినప్పటికీ గోపయ్య ఆచూకీ లభించలేదు. శుక్రవారం గ్రామంలోని చెరువు సమీపంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గ్రామస్తులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఇట్టి విషయం పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు మన్నె సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ రఘుపతి తెలిపారు.

# మున్సిపల్ సిబ్బంది బాగుంటే పారిశుధ్యం

**శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు**

**మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు, మున్సిపల్ సిబ్బందికి శంషాబాద్ లో ఉచిత ఆరోగ్య శిబిరం**

**ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ**



**రాజేంద్రనగర్, జూన్ 06 (ప్రజా జ్యోతి)** మున్సిపల్ సిబ్బంది బాగుంటే పారిశుధ్యం నెంబర్వన్ గా ఉంటుందని శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు అన్నారు. వందరోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు,వాటర్మన్స్, మున్సిపల్ సిబ్బందికి శంషాబాద్ ఉచిత ఆరోగ్య శుభ్రం ఏర్పాటుచేసి చెప్పాల్సిబ్బందికి రక్త పరీక్షలు, బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు, గుండె పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజూ తెల్లవారుజాము నుంచి మున్సిపాలిటీలో దుమ్ము ధూళి డ్రైనేజీ శుభ్రత లాంటి పనులు చేస్తూ పారిశుధ్యం పై నిరంతరం పనిచేస్తూ ఉంటారన్నారు వారి ఆరోగ్యం బాగుంటేనే మున్సిపాలిటీ కూడా అందంగా ఉంటుందన్నారు. అలాంటప్పుడు వారి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం మున్సిపల్ అధికారుల పైన కూడా ఉందన్నారు. దానిలో భాగంగానే వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా పంపిణీ చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అనిల్ కుమార్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా
# రైతుల అభివృద్ధికి కృషి

**మొదటి పేజీ తరువాయి...**

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ చేరుకున్నారు. రైతు మహోత్సవం వద్ద మంత్రులకు జిల్లా కలెక్టర్ మను చౌదరి, వ్యవసాయ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ లో ఏర్పాటు చేసిన రైతు మహోత్సవం కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన 150 కి పైగా స్టాల్ లను మంత్రులు పరిశీలించారు. స్టాల్ లలో ఆయిల్ ఫామ్, ప్రకృతి సిద్ధంగా పండించిన కూరగాయలు, ఉద్యానవన,పట్టుగుళ్ళ దండలను, నూనె గింజల ఉత్పత్తి స్టాల్ లను,పట్టు పరిశ్రమకు సంబంధించిన వాటిని పరిశీలించారు. భారీగా దిగుబడి వచ్చిన పామాయిల్ పంట పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతికత తో కూడిన వ్యవసాయంలో అధునాతన యంత్రాలను, డ్రిప్ ఇరిగేషన్, కొత్తగా వచ్చిన స్ప్రింక్లర్లను, పండ్ల రకాల నూతన వంగడాలను,వివిధ రకాల పంటల విత్తనాలను పరిశీలించారు. చీడ పీడల నుండి పంటలను రక్షించడానికి ఉపయోగించే క్రిమి సంహారక మందుల గురించి ఆరా తీశారు.నీలి విప్లవం ద్వారా చేప పిల్లల ఉత్పత్తి, శనిగరం ప్రాజెక్ట్ లో విడుదల చేసిన చేపలను ఎక్స్పరిమెంట్ ద్వారా అధికారులు వివరించారు. పాడి పరిశ్రమ పాల ఉత్పత్తి స్టాల్ లు, మేకలు, గొర్రెలు, ఆవులు, గేదెలు, కృత్రిమ గర్భధారణ తదితర వాటినీ పరిశీలించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడదు రైతులు ఆదాయాన్ని పెంచుకోవాలని అలా కావాలి అంటే మానవాళి కి కావలిసిన అన్ని పంటలు పండించాలన్నారు.



మన తాతలు రెండు కిలోల యూరియా వాడితే మనం 150 కిలోల యూరియా వాడుతున్నాం అన్నారు. మన పంటలు ఇతర దేశాలు కోమలి అంటే వారు టెస్ట్ చేసినప్పుడు అది పనికి వచ్చేలా ఉండాలన్నారు. ప్రకృతి సిద్ధంగా సేంద్రీయ ఎరువులతో పంటలు పండించాలని అప్పుడే మన ధాన్యానికి ఎక్కువ డిమాండ్ ఉంటుందన్నారు. వ్యవసాయ యూనివర్సిటీ వీసీ కు, ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, అనుభవం ఉన్న రైతుల ద్వారా మీరు నేర్చుకోండి అన్నారు. మన భూమికి ఏ పంట అవసరం ఏ పంట వేస్తే ఆదాయం అధికంగా వస్తుంది అని చూసిన తర్వాత పంటలు వేయాలన్నారు.

మనం ఇతర రాష్ట్రాల నుండి కూరగాయలు తెచ్చుకునే పరిస్థితి వచ్చిందని మనం ఇతర రాష్ట్రాలు ఇతర దేశాలకు కూరగాయలు పంపించే స్థాయికి రావాలన్నారు.తెలంగాణ రైతులను కాపాడుకుంటూనే సంతోషంగా ఉంటారని 35 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశాం అన్నారు.ఈ సంవత్సరం రైతు భరోసా రైతులు పంటలు వేయకముందే మీ ఖాతాలో డబ్బులు జమ అవుతాయన్నారు. రైతాంగానికి కావాల్సిన ఎన్ని కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. హుస్నాబాద్ లో గోదాములు ఏర్పాటు చేస్తాం,హుస్నాబాద్ కి దగ్గరలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉందన్నారు.వచ్చే నెలలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తాం అన్నారు.

ఆయిల్ ఫామ్ ద్వారా మూడవ సంవత్సరం నుండే ఆదాయం వస్తుందని అంతర పంటలు ద్వారా ఆదాయం వస్తుందని హార్టికల్చర్ నుండి కూడా పైసలు వస్తున్నాయన్నారు. కేంద్రం పూర్తిస్థాయిలో ఎరువులు సప్లై రావడం లేదని ఎరువులు యూరియా ముందే బఫర్ స్టాక్ పెట్టుకున్నాం విత్తనాలు కొరత లేదన్నారు. నష్టం వస్తున్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సన్ ఫ్లవర్, జొన్నలు, మక్కలు, పెసలు కూడా కొనుగోలు చేశాం అన్నారు. దీనిపై కూడా రాజకీయాలు మాట్లాడడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు రాజకీయాలకు అతీతంగా రైతులను ఆత్మీయంగా దగ్గర పెట్టుకోవాలన్నారు. కేంద్రం ఒత్తిడి తెచ్చి ఆయిల్ ఫామ్ మీద మీరు ప్రకటించిన మద్దతు ధరకు రైతుల దగ్గర నుండి ధాన్యం కొనాలని కేంద్రం కొనాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. పాడి పరిశ్రమ, ఆవులు, గేదెలు, చేపలు వ్యవసాయ అనుబంధ రంగాల పెంచాలన్నారు. మునగ ద్వారా మంచి ఆదాయం వస్తుందన్నారు.హుస్నాబాద్ రాబోయే రోజుల్లో పచ్చని పాడి పంటలతో సశ్యశ్యామలంగా ఉండాలన్నారు.రైతు మహోత్సవం లో మూడు రోజుల పాటు అన్ని అంశాల పై అవగాహన కల్పించాలని రైతులు మీ సమస్యలు చెప్పాలని మీ అనుభవాలు కూడా చెప్పాలన్నారు.



**తెలంగాణ రైతాంగానికి మార్గదర్శకత్వం కావాలి: మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ ఎత్తైన ప్రాంతం ఇక్కడ తొండలు గుడ్లు పెట్టే ప్రాంతం గా ఉండే గతంలో వైఎస్సార్ శంకు స్థాపన చేసిన గౌరవెల్లి ప్రాజెక్ట్ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కాలువలు వేగంగా పూర్తి చేస్తున్నాం అన్నారు.వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక యంత్రాలు, కిసాన్ మేళా రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు.సిద్ధిపేట, కరీంనగర్, హనుమకొండ, వరంగల్ జిల్లా రైతులు పాల్గొని అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.ఎన్ని పనులు ఉన్నా రైతు మహోత్సవాన్ని ఉపయోగించుకొని హార్టికల్చర్, సేరికల్చర్ తదితర వాటిపై అవగాహన కల్పించాలన్నారు. అడగగానే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇక్కడ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ ప్రాంత రైతులు చైతన్యం అయి మరింత ఆదాయాన్ని పెంచుకునే విధంగా ఇది ఉపయోగపడుతుందని అన్నారు. విద్యాలయాలను పెంచడం, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి కృషి చేయడం, కొండలు, గుట్టలతో ఉన్న ఇక్కడ టూరిజం అభివృద్ధి చేయడం ,ఈ ప్రాంతం 90 శాతం పాడి పశు వులతో ఉన్న ఇక్కడ మరింత అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం అన్నారు.



గ్రామీణ ప్రాంతాలుగా ఉన్న ఈ నియోజకవర్గాన్ని మరింత ఆదర్శవంతంగా చేస్తాం అన్నారు. ఈ నియోజకవర్గంలో అన్ని సమస్యలు పరిష్కారం చేయడానికి పెద్దమ్మ సహకారం తీసుకుంటాం రైతుల సహకారం కావాలన్నారు.మూడు రోజులు జరిగే ఈ రైతు మహోత్సవం ఉపయోగించుకోవాలన్నారు.హుస్నాబాద్ రైతాంగం ఎక్కడికి వెళ్లిన చెప్పేలా తెలంగాణ రైతాంగానికి మార్గదర్శకత్వం కావాలన్నారు. రైతులకు అవగాహన కలిగేలా వచ్చే మూడు రోజులు కార్యక్రమాలు ఉండాలని ఇక్కడికి వచ్చిన స్టాల్ లు ఓపికగా మా రైతులకు చెప్పాలన్నారు.

**డ్రోన్ లో వినియోగం పెంచాలి: ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

పంటల వేసిన తర్వాత వచ్చిన పంటలు ప్రాసెసింగ్ యూనిట్స్ ద్వారా ఉంటే రైతులకు లాభాలు ఉంటాయన్నారు. రైతులను ఒక గ్రూప్ గా ఏర్పాటు చేసి కొత్త టెక్నాలజీ, డ్రోన్ ల వినియోగాన్ని పెంచాలన్నారు. 4 సంవత్సరాల్లో వరికి ఎంత పెట్టుబడి ఎంత దిగుబడి వస్తుందో ఆయిల్ ఫామ్ కి ఎంత వస్తుందో చూడాలన్నారు.ఇన్ కామ్ టాక్స్ ద్వారా ఎక్కువ సబ్సిడీ లు వస్తాయన్నారు.రైతులు టెక్నాలజీ వాడకాన్ని పెంచుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు రాకుండా రాష్ట్ర,జిల్లాలో టాస్క్ఫోర్స్ పెంచుకోవాలన్నారు.

**ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేస్తుంది: రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు**

విత్తనాలు, గిట్టుబాటు ధరలు, యంత్రాలకు సబ్సిడీ అందిస్తూ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. 30 సంవత్సరాల క్రితమే ఆయిల్ ఫామ్ వేసి రాష్ట్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేస్తుందన్నారు. రైతు మహోత్సవం ద్వారా ప్రతి వ్యవసాయ అంశాలు ఆధునిక యంత్రాల పై అవగాహన కల్పిస్తాం అన్నారు.



**రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది: ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి**

రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతును రాజు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం వెళ్తుందన్నారు. రైతులకు అవగాహన కల్పించడానికి శాస్త్రవేత్తలు, మేధావులతో రైతు సదస్సులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రాగానే రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందన్నారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చారన్నారు. ప్రభుత్వం రాగానేడ్రిప్ ఇరిగేషన్, పనిముట్లకు సబ్సిడీ ఇస్తున్నాం గత ప్రభుత్వంలో సబ్సిడీ లేదన్నారు.వర్షాలకు పంట నష్టం జరిగితే పంట నష్టపరిహారం ఇస్తున్నారన్నారు.ఖమ్మం రైతులు మనకన్నా 30 సంవత్సరాలు అడ్వాన్స్ గా ఉన్నారని ఆయిల్ ఫామ్ ను వాళ్ళు ముందుకు తీసుకుపోతున్నారని అన్నారు. ఖమ్మంలో ఆయిల్ ఫామ్ గెలలు కోసేవారు కూడా కారుల్లో తిరుగుతున్నారన్నారు. మన ప్రాంతం తొండలు గుడ్లు పెట్టేవి అని చెప్పే వారు మన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్సార్ అన్నారు.మీకు వ్యవసాయం పట్ల అవగాహన కల్పించడానికి ఈ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.50 ఎకరాల్లో వరి,40 ఎకరాల మామిడి, 30 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ చేస్తున్న అన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి చేయాలని లేదంటే చౌడు భూములుగా మారుతాయన్నారు. వరి ద్వారా శ్రమ,పెట్టుబడు తప్ప ఏమి మిగలడం లేదన్నారు.

ఆయిల్ ఫామ్ ద్వారా అంతర పంటలు వేసుకోవచ్చు అన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రి 200 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని చాలా లాభాలు ఉన్నాయనీ కోతుల బెడద లేదన్నారు. ప్రకృతి విపత్తులకు అవకాశం లేదని డ్రిప్ సబ్సిడీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ గోపి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, అబ్దుల్ హమీద్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ , మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి , వైస్ చైర్మన్ బంక చందు, మాజీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.